
# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

గుంటూరు - ఆదివారం 14 జూన్ 2026 | సంపుటి: 10 | సంచిక: 160 | పేజీలు: 8+4 | వెల రూ.5

GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM |


**పెళ్లి పేరుతో 25 మంది మహిళలకు మోసం**




2

**నక్కను తొక్కిన లేడీ...**



2

## గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణకు అధిక ప్రాధాన్యత



- ఉపాధి హామీ నిధులను పూర్తిగా వినియోగించుకునేలా జలధార-జలహారతి పనులు
- వర్షపు నీటిని వడిసిపట్టేలా నీటి వనరులను సిద్ధం చేయాలి
- కాల్వలు, కరకట్టలు పటిష్టపరచాలి.. నీటి ప్రవాహాలకు ఆటంకం లేకుండా చూడాలి
- జలధార-జలహారతి పనులపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2

## అమరావతికి కేంద్రం బాసట



**కేంద్ర కార్యాలయ, నివాస సముదాయాలకు రూ.2533.99 కోట్లు.. కేంద్ర కేబినెట్ ఆమోదం**

అమరావతి, పి. మీరా హుస్సేన్ (మనం న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ కమిటీ (సీసీఈఏ) సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయ సముదాయం (సీజీజీపీఓఏ) , కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయం (జీపీఆర్ఏ) నిర్మాణాలకు మొత్తం రూ.2,533.99 కోట్ల వ్యయంతో ఆమోదం లభించింది. కూటమి ప్రభుత్వ చొరవతో అమరావతికి ప్రోత్సాహం కలుగుతోందని

...మిగతా 2లో

## రేపు సింగపూర్కు సీఎం

15, 16వ తేదీల్లో రెండు రోజుల పాటు పర్యటన

2026 సీఐఐ పెట్టబడుల సన్నాహక రోడ్ షోలో పాల్గొననున్న సీఎం

సింగపూర్ ప్రధాని, మంత్రులు, పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు

2

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

మంత్రి పార్థసారథికి వినతిపత్రం అందజేసిన ప్రొద్దుటూరు ప్రెస్ క్లబ్ సభ్యులు



ప్రొద్దుటూరు, జూన్ 13,(మనం న్యూస్): ప్రొద్దుటూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. శనివారం ప్రొద్దుటూరు పర్యటనకు విచ్చేసిన మంత్రికి ఆర్‌బి అతిథి గృహంలో.. జర్నలిస్టులు వారి సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేశారు. జర్నలిస్టులకు సామాజిక భద్రత కల్పించడంతో పాటు అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు

...మిగతా 2లో



## శ్రీకృష్ణ ఆలయంలో మంత్రి పార్థసారథి ప్రత్యేక పూజలు..

ప్రొద్దుటూరు,జూన్,13,(మనం న్యూస్): ఒక్కరోజు జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ప్రొద్దుటూరు పట్టణంలో ముందుగా శ్రీకృష్ణ ఆలయాన్ని ఎమ్మెల్యే

...మిగతా 2లో

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం: జూన్ 13,(మనం న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జవాబుదారీతన ంతో పనిచేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం సాయంత్రం మంత్రి మచిలీపట్నం నగరంలోని బృందావన్ థియేటర్ పక్కన ఉన్న తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక - ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యలను

...మిగతా 2లో

## కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారం సందర్భంగా గవర్నర్‌కి గుమ్మడి గోపాలకృష్ణ కృతజ్ఞతల



అమరావతి, జూన్ 13,(మనం ప్రతినిధి): ప్రతిష్టాత్మక కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా తన గురించి గౌరవపూర్వకంగా ప్రస్తావిస్తూ ప్రశంసలు తెలియజేసిన గౌరవనీయ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ కి ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ, పద్యనాటక రంగానికి తాను చేసిన సేవలను గుర్తించి, తెలుగు శాస్త్రీయ నాటక సంప్రదాయ పరిరక్షణకు, ప్రోత్సాహానికి అవసరమైన ప్రేరణను అందించినందుకు గవర్నర్ కి వినమ్ర ప్రణామాలు తెలియజేశారు.కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారం తనకు లభించడం వ్యక్తిగత గౌరవం మాత్రమే కాకుండా, తెలుగు పద్యనాటక రంగానికి, కళాకారులకు, నాటకాభిమానులకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ పురస్కారం తెలుగు నాటక రంగం, సంస్కృతి, సాంప్రదాయ కళారూపాల అభివృద్ధికి మరింత అంకితభావంతో సేవలు అందించేందుకు తనకు నూతన ఉత్సాహాన్ని, స్ఫూర్తిని కలిగించిందని అన్నారు.తెలుగు నాటక సంప్రదాయ వైభవాన్ని భావితరాలకు అందించేందుకు, యువతలో నాటక కళపై ఆసక్తి పెంపొందించేందుకు, రాష్ట్ర నాటక అకాడమీ ద్వారా మరింత కృషి కొనసాగిస్తానని గుమ్మడి గోపాలకృష్ణ తెలిపారు.

## విదేశీ పర్యటనకు ప్రధాని మోడీ



ఢిల్లీ, జూన్ 13 : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. ఫ్రాన్స్, స్లోవేకియాల వారం రోజుల పర్యటనకు శనివారం బయలుదేరారు. అక్కడ ఆయన జీ7 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడం సహా పలువురు ప్రపంచ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలూ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ భారతదేశ వ్యూహాత్మక దార్శనికతలో ఫ్రాన్స్‌ను ఓ కీలక భాగస్వామిగా అభివర్ణించారు. ఈ ఏడాది ఆరంభంలో ఇరు దేశాల మధ్య సంబంధాలను ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంగా ఉన్నతీకరించినప్పటి నుంచి సాధించిన పురోగతిని సమీక్షించడంపై.. తాను ఇమ్మానుయేల్ మెక్రాన్‌తో సమావేశం కానున్నట్టు తెలిపారు. ఈ భేటీలో ఇరు దేశాధినేతలు పలు ప్రధాన ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపైనా చర్చించే అవకాశమున్నట్టు తెలుస్తోంది. ఫ్రాన్స్ పర్యటన అనంతరం.. స్లోవేకియాలో పర్యటించనున్నారు ప్రధాని మోదీ. 1993లో ఆ దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఓ భారత ప్రధానమంత్రి అక్కడ పర్యటించడమిదే తొలిసారి కావడం విశేషం. స్లోవేకియా అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రిని, ప్రధాని రాబర్ట్ ఫికోలను కలిసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా నని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. పెరుగుతున్న ద్వైపాక్షిక సంబంధాలలో ఈ పర్యటనను ఓ చరిత్రాత్మక మైలురాయిగా ఆయన అభివర్ణించారు. ఎవియాన్‌లో జరుగుతున్న జీ7 శిఖరాగ్ర సమావేశంలో భారత్ పాల్గొనడాన్ని మోడీ ప్రస్తావిస్తూ.. వరుసగా ఎనిమిదో సారి ఆహ్వానం అందడం గొప్ప అవకాశంగా భావించారు. దీంతో

...మిగతా 2లో



## ఒప్పందంపై ఉత్కంఠ

- ఈ వారాంతంలోనే కుదురుతుందన్న ట్రంప్
- తోసిపుచ్చిన ఇరాన్

వాషింగ్టన్, దుబాయ్, జూన్ 13: అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదరడంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ వారాంతంలోనే జెనీవా వేదికగా అంగీకారం కుదురుతుందని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించగా... ఆయన ప్రకటనను ఇరాన్ తోసిపుచ్చింది. అయితే

...మిగతా 2లో

## పాక్ చేతికి హంగోర్ జలాంతర్గామి



ఇస్లామాబాద్, జూన్ 13 : చైనా నిర్మించిన హంగోర్ తరగతి జలాంతర్గామి పాకిస్థాన్ చేతికి అందింది. అది తాజాగా కరాచీ రేవును చేరింది. అది డీజిల్-ఎలక్ట్రిక్ ఎటాక్ సబ్మెరైన్. ఇలాంటివి మొత్తం 8 జలాంతర్గాములను పాక్ కొనుగోలు చేస్తోంది. ఇందులో నాలుగింటిని చైనా నిర్మిస్తుంది. మిగతావాటిని సాంకేతిక పరిజ్ఞాన బదలాయింపు కింద కరాచీలో రూపొందిస్తారు. హంగోర్ అంటే బెంగాలీలో సొరచేప అని అర్థం. 1971కు ముందు తమ దేశంలో భాగంగా బంగ్లాదేశ్ ఉన్నప్పటి ఆనవాయితీకి అనుగుణంగా ఈ పేరును పాక్ ఖరారు చేసింది. ఈ తరగతి జలాంతర్గాములు అధునాతనమైనవి. ప్రత్యర్థి కంటపడకుండా దాడి చేసే సామర్థ్యం వీటికి ఉందని అధికారులు తెలిపారు.

## ట్రంప్ బర్త్ డే... వైట్‌హౌస్‌లో 'కేజ్ ఫైట్'.. రూ.500 కోట్ల ఖర్చు!

2

## గృహహింస చట్టం కింద భర్తకు విధించిన శిక్ష రద్దు చేస్తూ సుప్రీంకోర్టు వ్యాఖ్య

2



## భారత నౌకలపై దాడి చేసింది ఇరానే

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆరోపణ
- అమెరికాను జవాబుదారీ చేయాలి : ఇరాన్

2



## వైమానిక స్థావరంలో కూలిన విమానం

## ఐదుగురి మృతి



### రాజ్‌నాథ్ సింగ్ దిగ్భ్రాంతి

డిస్పూర్, జూన్ 13 : అస్సాంలోని జోర్హాట్ వైమానిక స్థావరంలో విమాన ప్రమాదం చోటుచేసుకుంది. భారత వైమానిక దళానికి చెందిన ఏఎన్-32 రవాణా విమానం ఎయిర్‌బేస్ లోపల ల్యాండ్ అవుతుండగా, మంటలు చెలరేగడంతో కూలిపోయింది. ఈ ఘటనలో వాయుసేనకు చెందిన ఐదుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని ఐఏఎఫ్ అధికారులు వెల్లడించారు. తీవ్రంగా గాయపడిన కో-పైలట్‌కు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అత్యున్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు అధికారులు పేర్కొన్నారు. మృతులను స్క్వాడ్రన్ లీడర్ ప్రశాంత్ సింగ్, ఫ్లైట్ లెఫ్టినెంట్ శుభమ్ కుమార్, సార్జెంట్ జితేంద్ర శర్మ, అగ్నివీర్ (వాయు)కు చెందిన ఖేమరామ్ కుమావత్, డానిష్ ఆలమ్‌గా గుర్తించారు.

విమాన ప్రమాదంలో వాయుసేనకు చెందిన ఐదుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోవడంపై రక్షణమంత్రి రాజ్నాథ్ సింగ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన

...మిగతా 2లో

## బాలిస్టిక్ క్షిపణి దాడులకు భారత్ చెక్

- డీఆర్డీఓ పరీక్ష సక్సెస్
- కేంద్ర రక్షణ మంత్రి

2



## ప్రపంచంలో రెండింతలైన బియ్యం ఉత్పాదన

- చైనా, భారత్, థాయ్లాండ్‌లు అత్యధిక ఉత్పాదకులు
- ఇల్లినోయి అర్బానా షాంపేన్ విశ్వవిద్యాలయ పరిశోధకులు వెల్లడి



ఢిల్లీ, జూన్ 13 : చైనా, భారత్, థాయ్లాండ్‌లు ప్రపంచంలో అత్యధికంగా వరి పండిస్తున్న దేశాలని ఒక కొత్త అధ్యయనం వెల్లడించింది. 2006 నుంచి 2015 వరకూ ప్రపంచంలో మొత్తం 71.3 కోట్ల టన్నుల బియ్యం ఉత్పత్తి కాగా ఈ మూడు దేశాలు ఉత్పాదనలో మొదటి మూడు స్థానాలు ఆక్రమించాయని అమెరికాకు చెందిన ఇల్లినోయి అర్బానా షాంపేన్ విశ్వవిద్యాలయ పరిశోధకులు వెల్లడించారు. 1960 దశకం నుంచి 2010 దశకం వరకూ ప్రపంచంలో వరి ఉత్పాదన రెండింతలయ్యిందని వారు వెల్లడించారు. విస్తరించిన నీటిపారుదల, పెరిగిన పోషకాల వాడకం వంటి సేద్య నిర్వహణ ప్రక్రియలు ఉత్పాదనను స్థిర వృద్ధి దిశగా

...మిగతా 2లో

## వైమానిక స్థావరంలో కూలిన విమానం

(మొదటి పేజీ తరువాయి)

వాయుసేన యోధుల కుటుంబాలకు అండగా ఉంటామని పేర్కొన్నారు. దేశానికి వారు అందించిన సేవలను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామన్నారు. ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఏఎన్-32 జెట్ దృఢమైన, రెండు ఇంజన్లు గల టర్బోప్రాప్. ఈ సైనిక రవాణా విమానాన్ని తీవ్రమైన వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా రూపొందించారు. ఇది ఎత్తైన ప్రదేశాలలోని ఎయిర్‌ఫీల్డ్‌లలో, వేడి ఉష్ణమండల వాతావరణాల్లోనూ సమర్థంగా పనిచేస్తుంది. 7.5 టన్నుల సరకును, 50 మంది ప్రయాణికులను, 42 మంది పారాట్రూపర్లను రవాణా చేయగలదు. ప్రకృతి విపత్తుల సమయంలో మారుమూల ప్రాంతాలలో సామగ్రిని జారవిడవడానికి ఈ విమానాన్ని విస్తృతంగా ఉపయోగిస్తారు.

## ప్రపంచంలో రెండింతలైన బియ్యం ఉత్పాదన

(మొదటి పేజీ తరువాయి)

నడిపాయని, వాతావరణ ప్రతికూలతల కారణంగా తలెత్తిన నష్టాలను భర్తీ చేశాయని అధ్యయనకర్తలు తెలిపారు. ప్రపంచ బియ్యం ఉత్పాదనలో సింహభాగం ఆసియా ఖండంలోనే నమోదవుతోందని, భారత్, చైనాలతోపాటు ఇతర దక్షిణ, ఆగ్నేయాసియా దేశాలు ఈ విషయంలో అగ్రభాగాన నిలుస్తున్నాయని ఈ అధ్యయనంలో పాల్గొన్న ప్రొఫెసర్ అతుల్ జైన్ పేర్కొన్నారు. వరి పంట విస్తృతి 52 శాతం పెరగడం కూడా బియ్యం ఉత్పాదన పెరగడానికి ప్రధాన కారణమని నీటి పారుదల కలిగిన ప్రాంతాల్లో 39 శాతం, వర్షాధార ప్రాంతాల్లో 13 శాతం పంట విస్తరణలో పెరుగుదల నమోదైందని అధ్యయనం తెలిపింది. నైట్రోజన్ ఎరువులు, ఇతర పోషకాల వాడకం 24 శాతం పెరిగిందని గుర్తించింది. పర్యావరణ సంబంధ అంశాలు కూడా ఉత్పాదకతను పెంచాయని, వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ పెరుగుదల 30 శాతం, నైట్రోజన్ పెరుగుదల 1 శాతం ఉత్పాదకత పెరుగుదలకు దోహదపడ్డాయని తెలిపింది. అయితే వాతావరణ మార్పుల కారణంగా ఉత్పాదకత ఏడుశాతం తగ్గిందని వెల్లడించింది.

## విదేశీ పర్యటనకు ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

భారత్‌పై దాని అంతర్జాతీయ భాగస్వాములు ఉంచిన విశ్వాసం, ప్రపంచవ్యాప్తంగా భారత్ విస్తరిస్తున్న ప్రభావాన్ని ప్రతిబింబిస్తుందని మోడీ అన్నారు. 'జీ7లో భారత్ తన వాదనను మాత్రమే వినిపించదు. గ్లోబల్ సౌత్ ఆకాంక్షలపైనా గళం విప్పుతుంది' అని చెప్పుకొచ్చారు ప్రధాని మోడీ.

**ప్రధాని పర్యటన వివరాలిలా..**

జూన్ 14, 15: స్లోవేకియాకు స్వాతంత్ర్యం వచ్చాక అక్కడ పర్యటిస్తున్న తొలి భారత ప్రధానిగా మోడీ గుర్తింపు పొందనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రినీ, ప్రధానమంత్రి రాబర్ట్ ఫికోలతో చర్చలు జరపడం సహా పలువురు వ్యాపార ప్రముఖులనూ కలవనున్నారు. జూన్ 16-17: ఫ్రాన్స్‌లోని ఎవియాన్లో జరిగే జీ7 శిఖరాగ్ర సమావేశానికి మోడీ హాజరుకానున్నారు. కీలకమైన ప్రపంచ, ప్రాంతీయ అంశాలపై అంతర్జాతీయ నాయకులతో చర్చలు జరపనున్నారు. గ్లోబల్ సౌత్ అంశాలపైనా గళమెత్తే అవకాశముంది. జూన్ 18: పారిస్లో జరిగే వివాటెక్ 2026కు ఫ్రాన్స్ ప్రెసిడెంట్ మెక్రాన్తో పాటు మోడీ హాజరుకానున్నారు. అక్కడ ఫ్రాన్స్‌లోని భారతీయులతో సంభాషించనున్నారు.

**అజెండా ఇదే..**

ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్‌తో కలిసి 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ పర్యటన నైస్లో ప్రారంభమౌతుందని ప్రధాని మోదీ తెలిపారు. భారత్-ఫ్రాన్స్ ఆవిష్కరణల సంవత్సరంలో భాగంగా జరుగుతున్న ఈ కార్యక్రమం.. పర్యావరణ వ్యవస్థలోని ఆవిష్కర్తలు, స్టార్టప్లు, కీలక భాగస్వాములను ఒకవేదికపై చేర్చనుంది. 'ఎన్డీఏ ప్రభుత్వం యువత నేతృత్వంలోని అభివృద్ధికి బలంగా కృషి చేస్తోంది. 12 ఏళ్లలో దేశంలోని యువత ఆత్మవిశ్వాసంతో తమ ఆకాంక్షలను సాధించడం విశేషం' అని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు.

## పెళ్లి పేరుతో 25 మంది మహిళలకు మోసం

### కోట్లు కొల్లగొట్టిన వైనం

**లఖ్‌నవూ, జూన్ 13 :** పెళ్లి పేరుతో ఓ వ్యక్తి ఏకంగా 25 మందికి పైగా మహిళలను మోసం చేశాడు. వాళ్ల దగ్గర నుంచి కోట్ల రూపాయలు కాజేశాడు. ఓ వృద్ధురాలు ఇచ్చిన ఫిర్యాదుపై దర్యాప్తు చేపట్టగా విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌కు చెందిన అనూజ్ కుమార్ చంద్రప్రకాష్ త్రివేదిని మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే..

మహారాష్ట్ర లోని ఠానే పోలీసులకు 2022 మార్చిలో ఓ ఫిర్యాదు అందింది. వార్తా పత్రికలో వచ్చిన వివాహ ప్రకటన ఆధారంగా 2019లో తన మనవరాలిని పెళ్లి చేసుకొని అజయ్ అగర్వాల్ (పేరు మార్చుకొని) మోసం చేశాడని ఓ వృద్ధురాలు ఫిర్యాదు చేశారు. వివాహం జరిగిన కొంత కాలానికి కొత్త ఫ్లాట్ కొనాలని, మరో ఇల్లు కట్టేందుకు డబ్బులు కావాలంటూ తమపై ఒత్తిడి చేసినట్లు ఆరోపించారు. ఆ తర్వాత పలుమార్లు రూ.82లక్షలు నగదు కూడా తీసుకున్నట్లు తెలిపారు. 2022 ఫిబ్రవరిలో బంధువుల వివాహానికి వెళ్తున్నట్లు చెప్పి 33 తులాల బంగారంతో పరారైనట్లు పేర్కొన్నారు. ఆ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయగా.. విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. త్రివేది ఇదేతరహాలో మరో 25 మందికి పైగా మహిళలను మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు.

**దివ్యాంగులు.. వితంతువులే టార్గెట్**

మ్యాట్రిమోనియల్ ప్లాట్‌ఫామ్‌లో దివ్యాంగులు, వితంతువులు, నిస్సహాయ స్థితిలో ఉన్న మహిళలను త్రివేది లక్ష్యంగా చేసుకున్నట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. సానుభూతితో పెళ్లి చేసుకొని.. వారి నుంచి డబ్బు, నగదు తీసుకొని పరారయ్యేవాడని తేలింది. అలా కాజేసిన డబ్బుతో బీఎండబ్ల్యూ కారును కూడా కొనుగోలు చేశాడు. అరెస్టు నేపథ్యంలో పోలీసులు దాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ మోసంలో త్రివేది కుమారుడికి కూడా భాగస్వామ్యం ఉన్నట్లు పోలీసులు తేల్చారు. దీంతో అతడిపై కూడా కేసు నమోదు చేశారు.

## నక్కను తొక్కిన లేడీ

### లక్కీ లేడీ.. వారం వ్యవధిలో రెండుసార్లు లాటరీ జాక్‌పాట్


**ఒట్టావా, జూన్ 13 :** నక్క తోక తొక్కడం అంటే ఇదే మరి. సాధారణంగా అదృష్టం ఒకసారి వరించడమే గొప్ప విషయం. అలాంటిది కెనడాకు చెందిన ఓ మహిళకు రెండుసార్లు అదృష్టం వచ్చి పడింది. వారం వ్యవధిలోనే ఆమె రెండు లాటరీలు గెలుచుకొని.. కోట్ల రూపాయలు సొంతం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఒంటారియోలోని మిస్సిసాగకు చెందిన ట్రాంగ్ ఫామ్ తన నలుగురు సహోద్యోగులతో కలిసి గతేడాది ఒక లాటరీని కొనుగోలు చేశారు. దానికి 60 మిలియన్ల కెనెడియన్ డాలర్ల(భారత కరెన్సీలో రూ.407 కోట్లకు పైగా) జాక్‌పాట్ తగిలింది. దాన్ని ఆ ఐదుగురూ సమానంగా పంచుకున్నారు. ఒక వారం వ్యవధిలోనే ఆమె స్క్రాచ్ కార్డ్ అనే మరో లాటరీని కొనుగోలు చేశారు. ఆశ్చర్యకరంగా.. దానికి కూడా జాక్‌పాట్ తగిలింది. ఈ లాటరీతో 2,50,000 కెనెడియన్ డాలర్లు (భారత కరెన్సీలో రూ.1.60 కోట్లకు పైగా) వచ్చాయి. అయితే, ఈ లాటరీని ఆమె గ్రూప్‌గా కొనుగోలు చేశారా లేక ఒంటరిగా కొన్నారా అనే విషయం తెలియరాలేదు. సాధారణంగా జీవితంలో ఒకసారి లాటరీ తగలడమే చాలా అరుదు. అలాంటిది ట్రాంగ్ వారం వ్యవధిలోనే రెండుసార్లు భారీ మొత్తంలో లాటరీని దక్కించుకోవడం కెనడా వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. అనేక మంది లాటరీ నిపుణులు కూడా ఇది అసాధ్యమంటూ ఆశ్చర్యం వ్యక్తంచేశారు. సోషల్ మీడియాలోనూ 'లక్కీ లేడీ' అంటూ నెటిజన్లు పోస్టులు పెట్టారు.

# అమరావతికి కేంద్రం బాసట

(మొదటి పేజీ తరువాయి)

టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అమరావతిని దేశంలోనే అత్యాధునిక పరిపాలనా కేంద్రంగా తీర్చిదిద్దాలనే కేంద్ర ప్రభుత్వ సంకల్పానికి ఈ నిర్ణయం నిదర్శనం. కేంద్ర ప్రభుత్వ కార్యాలయ సముదాయం నిర్మాణానికి రూ.1,299.08 కోట్లు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయం నిర్మాణానికి రూ.1,234.91 కోట్లు మంజూరు చేయడం ద్వారా అమరావతి అభివృద్ధికి మరో కీలక మైలురాయి నిర్మాణం అయింది. అమరావతి రాజధాని ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, నివాస సముదాయాల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూమిని కేటాయించింది. కేంద్ర ప్రభుత్వ కార్యాలయ సముదాయం కోసం 5.53 ఎకరాల భూమిలో సుమారు 23.25 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు ఆధునిక టవర్లతో కూడిన కాంప్లెక్స్ నిర్మించనున్నారు. ఈ సముదాయంలో సుమారు 8,000 మంది అధికారులు, ఉద్యోగులు పనిచేసేలా అన్ని ఆధునిక సౌకర్యాలు కల్పించనున్నారు .ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ శాఖలను ఒకే ప్రాంగణంలోకి తీసుకురావడం ద్వారా పరిపాలనా సమన్వయం మెరుగుపడటంతో పాటు ప్రజలకు సేవలు మరింత సమర్థవంతంగా అందే అవకాశం కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం 17 ఎకరాల విస్తీర్ణంలో జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామడేషన్ (ఎఖఆ) ప్రాజెక్టును నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులో సుమారు 1,504 ఆధునిక నివాస యూనిట్లు, పార్కింగ్ సదుపాయాలు, కమ్యూనిటీ సౌకర్యాలు ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నరు.ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణ బాధ్యతలను కేంద్ర ప్రజా పనుల శాఖ (సీపీడబ్ల్యుడీ) చేపట్టనుండగా, గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలకు అనుగుణంగా పర్యావరణహిత నిర్మాణాలు చేపట్టనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది .నిర్మాణ దశలో ప్రతి ఏడాది సుమారు 7 లక్షల మాన్-డేస్ ఉపాధి, నిర్వహణ దశలో 50 వేల మాన్-డేస్ ఉపాధి అవకాశాలు సృష్టించబడనున్నాయని కూటమి నాయకులు తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణంలో శాసనసభ, సచివాలయం, హైకోర్టు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, నివాస సముదాయాలు సమగ్రంగా అభివృద్ధి చెందేలా కేంద్ర ప్రభుత్వం నిరంతరం సహకారం అందిస్తోందని బీజేపీ నేత మాధవ్ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, రాజధాని నిర్మాణం వంటి అంశాల్లో కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న చిత్తశుద్ధి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, అమరావతి రాజధాని నిర్మాణానికి నిరంతరం సహకారం అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కేంద్ర మంత్రివర్గ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున, బీజేపీ రాష్ట్ర శాఖ తరఫున మాధవ్ కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రంప్ బర్త్ డే... వైట్‌హౌస్‌లో 'కేజ్ ఫైట్'.. రూ.500 కోట్ల ఖర్చు!



**వాషింగ్టన్, జూన్ 13 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 80వ పుట్టిన రోజును ఘనంగా చేసుకునేందుకు సిద్ధమయ్యారు. ఇందుకోసం అధ్యక్ష భవనంలో యూఎఫ్‌సీ 'కేజ్ ఫైట్'ను నిర్వహించనున్నారు. వైట్‌హౌస్ చరిత్రలోనే తొలిసారిగా ఇటువంటి కార్యక్రమం కోసం భారీ వేదికను ఏర్పాటు చేయడం విశేషం. ఆదివారం (జులై 14న) రాత్రి నిర్వహించే ఈ ఈవెంట్‌కు 60 మిలియన్ డాలర్లు (సుమారు రూ.500 కోట్లు) ఖర్చు చేయనున్నట్లు అంచనా. అమెరికా స్వాతంత్ర్య దినోత్సవాన్ని (జులై 4) పురస్కరించుకొని ఈ కార్యక్రమానికి 'యూఎఫ్‌సీ ఫ్రీడమ్ 250' అని పేరు పెట్టారు. యూఎఫ్‌సీ అంటే.. అల్టిమేట్ ఫైటింగ్ ఛాంపియన్‌షిప్. అధ్యక్షుడు ట్రంప్‌నకు ఈ పోటీలంటే ఎంతో ఇష్టం. గతంలో చాలా ఈవెంట్లను ప్రత్యక్షంగా వీక్షించారు. యూఎఫ్‌సీ సీఈవో డానా వైట్ కూడా ట్రంప్‌నకు సన్నిహితుడు.

వీరి స్నేహానికి ప్రతీకగానే వైట్‌హౌస్‌లో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఏడాది కాలంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఆదివారం రాత్రి జరిగే ఫ్రీడమ్ 250లో పలు దేశాలకు చెందిన ప్రముఖ ఫైటర్లు తలపడనున్నారు. యూఎఫ్‌సీ ఫ్రీడమ్ 250 ఈవెంట్ కోసం వైట్‌హౌస్ సౌత్ లాన్ ముస్తాబైంది. 'ది క్లా' పేరుతో భారీ వేదికను రూపొందించారు. 92 అడుగుల ఎత్తు, 154 అడుగుల వెడల్పు, 600 టన్నుల భారీ స్థాయిలో తాత్కాలిక పైకప్పును నిర్మించారు. వేదిక మధ్యలో యూఎఫ్‌సీ ఆక్టాగాన్‌తోపాటు మూడు నుంచి నాలుగు వేల మంది అతిథులు కూర్చొని వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. వేలాది మంది సామాన్యులు చూసేందుకు వైట్‌హౌస్ బయట కూడా భారీ స్క్రీన్లను పెట్టారు. అయితే, ఈఫిల్ టవర్ మాదిరిగా ఈ తాత్కాలిక నిర్మాణం శాశ్వతంగా ఉండిపోయే అవకాశం ఉందని ట్రంప్ చెప్పడం విశేషం. ట్రంప్ పుట్టినరోజు సందర్భంగా వైట్‌హౌస్‌లో యూఎఫ్‌సీ పోటీలు నిర్వహించడం స్థానికంగా తీవ్ర విమర్శలకు కారణమైంది. ప్రభుత్వ స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా ఓ ప్రైవేటు క్రీడా కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారంటూ కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే, ఇందులో జోక్యం చేసుకోవడానికి స్థానిక డిస్ట్రిక్ట్ కోర్టు నిరాకరించింది. మరోవైపు, వైట్‌హౌస్ ఈ కార్యక్రమాన్ని సమర్థించుకుంది. దీని నిర్వహణ ఖర్చును యూఎఫ్‌సీనే భరిస్తోందని స్పష్టం చేసింది.

# బాలిస్టిక్ క్షిపణి దాడులకు భారత్ చెక్

**ఢిల్లీ, జూన్ 13 :** దేశ రక్షణలో భారత్ మరో కీలక మైలురాయిని చేరుకుంది. శత్రుదేశాల నుంచి ఎదురయ్యే విభిన్న ముప్పులను ఎదుర్కొనేలా మన రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసుకుంది. బాలిస్టిక్ మిసైల్ డిఫెన్స్, యాంటీ షిప్ వార్‌ఫేర్‌లో కొత్త టెక్నాలజీని డీఆర్డీవో విజయవంతంగా పరీక్షించింది. దీంతో దీర్ఘశ్రేణి బాలిస్టిక్ క్షిపణుల దాడులను తిప్పికొట్టే సామర్థ్యం భారత్‌కు లభించినట్లయ్యింది. ఈ విషయాన్ని కేంద్ర రక్షణమంత్రి రాజనాథ్ సింగ్ ఎక్స్‌లో వెల్లడిస్తూ.. ప్రయోగానికి సంబంధించిన ఫొటోలను షేర్ చేశారు.

దీర్ఘశ్రేణి ఖండాంతర క్షిపణుల ఆట కట్టించే మల్టీలేయర్ బాలిస్టిక్ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థను డీఆర్డీవో ఇటీవల విజయంతంగా పరీక్షించింది. జూన్ 10, 11 తేదీల్లో వరుసగా మూడు ఫ్లైట్ టెస్టును నిర్వహించింది. ఇందులో ఇంటర్సెప్టర్లు విజయవంతంగా తమ లక్ష్యాలను ఛేదించి.. బీఎండీ సామర్థ్యాన్ని నిరూపించాయి. ఖండాంతర క్షిపణి ముప్పును ఎదుర్కొనేలా అధునాతన సాంకేతికతతో ఈ డిఫెన్స్ వ్యవస్థను డీఆర్డీవో రూపొందించింది. దీంతో బీఎండీ సామర్థ్యం కలిగిన దేశాల జాబితాలో భారత్ చేరినట్లయ్యిందని డీఆర్డీవో వెల్లడించింది. ఇక నావెల్ యాంటీ-షిప్ మిసైల్ మీడియం రేంజ్ తొలి పరీక్షను కూడా శాస్త్రవేత్తలు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్డీవోను రక్షణమంత్రి రాజనాథ్ సింగ్ అభినందించారు.

## గొలుసుకట్టు చెరువుల పునరుద్దరణకు అధిక ప్రాధాన్యత

**(అమరావతి, జూన్ 13,పి.మీరాహుస్సేన్. మనం న్యూస్ ప్రత్యేక ప్రతినిధి):** ప్రస్తుతం జరుగుతోన్న జలధార-జలహారతి పనుల్లో గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ-అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతివ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జలధార పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. శనివారం సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జలధార-జలహారతి పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఉపాధి హామీ నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా జలధార పనులు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ నిధుల వినియోగంలో అలసత్వాన్ని ప్రదర్శించవద్దన్నారు. నీటి మిగులు బేసిన్ల నుంచి తక్కువ నీటి లభ్యత ఉన్న బేసిన్లను కనెక్ట్ చేసే పనులను చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. జలధార పనుల కింద చెక్ డ్యాములు, ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్లు, కాంటూర్ కందకాల పునరుద్ధరణ పనుల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. చిన్న వాగుల అభివృద్ధికి వాల్మీకిపురం వాగు అభివృద్ధి మోడల్ పరిశీలించాలని సూచించారు. నీటి భద్రత విషయంలో ప్రతీ జిల్లా ఒక వినూత్నమైన విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. జలధార మొదటి విడత పనులు పూర్తయిన తర్వాత చెక్ డ్యాములు, ఫామ్ పాండ్లు, చెరువులకు గండ్లు పడకూడదన్నారు. నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా కాలువలు, కరకట్టలలో అడ్డంకులు తొలగించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. జలధార వల్ల కలిగే లాభాలను ఇరిగేషన్, అవేర్ వంటి సంస్థలు ఎప్పటికప్పుడు అంచనా వేయాలన్నారు. జిల్లాల వారీగా భూగర్భ జలాల పునరుద్ధరణ లెక్కలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. జలధార కార్యక్రమంలో స్థానికులు, రైతులు, నీటి సంఘాలను భాగస్వాములు చేయాలని... దీనికి ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాలని సీఎం సూచించారు. ఈ సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రేపు సింగపూర్కు సీఎం

**అమరావతి, జూన్ 13,(మనం ప్రత్యేక ప్రతినిధి):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు రోజుల పాటు సింగపూర్లో పర్యటించనున్నారు. 14 తేదీ ఉదయం 11.35 గంటలకు బెంగళూర్ నుంచి సీఎం సింగపూర్ బయల్దేరి వెళ్లనున్నారు. సింగపూర్ చేరుకున్న అనంతరం 15వ తేదీన సింగపూర్ కాలమానం ప్రకారం ఉదయం 10.30 గంటలకు ఆ దేశంలోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులేతో మొదటగా సీఎం సమావేశం అవుతారు. పర్యటనలో తొలిరోజు స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులతో జరిగే రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు సీఎం హాజరవుతారు. అనంతరం యూఎన్ హాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనాక్లాడియా రాస్ బాచ్ తో విందు సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. సింగపూర్ సీనియర్ మంత్రి లో యెన్ లింగ్తో సమావేశం అవుతారు. తర్వాత గూగుల్ క్లౌడ్ ఏపీఏపీ అధ్యక్షుడు కరణ్ భజ్వా, జీఐసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ అడ్వైజర్ లిమ్ సియాంగ్ గౌన్తో చర్చిస్తారు. వైసీహెచ్ లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రాబర్ట్ యాప్తోనూ, నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ సింగపూర్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ టాన్ యెంగ్ చెయ్తో భేటీ అవుతారు. సింగపూర్ ప్రధానమంత్రి లారెన్స్ వాంగ్తోనూ పలు అంశాలపై చర్చిస్తారు. సింగపూర్ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్తోనూ భేటీ అవుతారు.

సీఐఐ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి బృందంతోనూ సమావేశం అవుతారు. హోం మంత్రి కె షణ్ముగమ్, మానవ వనరుల శాఖ మంత్రి టాన్ సీ లెంగ్తో చివరిగా భేటీ అవుతారు. రెండవ రోజు పర్యటనలో భాగంగా 16వ తేదీ ఉదయం కాకతీయ కల్చరల్ అసోసియేషన్ సీబీఎన్361ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. ఏపీఏసీ సెమికండక్టర్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. సుర్బానా జురాంగ్-అమరావతి ప్లానింగ్ సమావేశానికి హాజరవుతారు. అనంతరం సింగపూర్ ఉప ప్రధానమంత్రి, వాణిజ్య మంత్రి గాన్ కిమ్ యాంగ్ బృందంతో సమావేశం అవుతారు. తర్వాత 'వరల్ సిటీస్ సమ్మిట్' లీడర్షిప్ ప్లీనరీలో పాల్గొని ప్రసంగిస్తారు. తర్వాత వరల్ సిటీస్ సమ్మిట్ ఎగ్జిబిషన్ సందర్శిస్తారు. సింగపూర్ పెవిలియన్, ఇన్నోవేటర్ల అలయ్, గూగుల్ టెక్నాలజీస్ స్టాల్స్ ప్రధానంగా పరిశీలిస్తారు. సీట్రియమ్ సమావేశంలోనూ పాల్గొంటారు.

పర్యటనలో చివరిగా సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ 2026 బిజినెస్ రోడ్ షోలో పాల్గొంటారు. సింగపూర్ పర్యటనకు ముఖ్యమంత్రి వెంట పురపాలక శాఖ మంత్రి నారాయణ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఈడీబీ సీఈఓ షన్మోహన్, సీఆర్డీఏ అధికారుల బృందం కూడా వెళ్లనుంది. రాజధాని అమరావతి నిర్మాణ ప్రాజెక్టులు సహా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు సీఎం బృందం సింగపూర్ లో పర్యటించనుంది. 16 తేదీ రాత్రి 10 గంటలకు ముఖ్యమంత్రి స్వదేశానికి తిరిగి రానున్నారు.

# భారత నౌకలపై దాడి చేసింది ఇరానే

**వాషింగ్టన్/ఢిల్లీ, జూన్ 13 :** ఒమన్ తీరంలో వాణిజ్య నౌకలపై ఈ వారం జరిగిన దాడులకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దాడులు చేసింది తాము కాదన్నారు. హర్మూజ్ జలసంధిని వీడుతున్న భారత నౌకలపై ఇరానే డ్రోన్లతో దాడులకు తెగబడిందని.. అది ఎంతమాత్రమూ ఆమోదయోగ్యం కాదని 'ట్రూత్ సోషల్'లో శుక్రవారం పోస్టు పెట్టారు. ఒమన్ తీరంలో భారతీయులున్న మూడు వాణిజ్య నౌకలపై ఈ వారంలో దాడులు జరగ్గా.. ముగ్గురు భారతీయ నావికులు మరణించిన సంగతి గమనార్హం. తమ దిగ్బంధనాన్ని ఉల్లంఘిస్తూ ఇరాన్ నుంచి చమురును రవాణా చేసేందుకు ప్రయత్నించినందుకే ఆ నౌకలపై దాడి చేశామని అమెరికా సెంట్రల్ కమాండ్ కూడా ప్రకటించింది. అయినప్పటికీ ట్రంప్ ఇప్పుడు అందుకు భిన్నమైన ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది.

ట్రంప్ ప్రకటన కంటే ముందు.. వాణిజ్య నౌకలపై అమెరికా దాడులను భారత్ మరోసారి తీవ్రంగా ఖండించింది. అలాంటి ప్రాణాంతక దాడులు ఎంతమాత్రమూ ఆమోదయోగ్యం కావని పేర్కొంది. దిల్లీలో అమెరికా దౌత్యాధికారి జేసన్ మీక్స్‌ను శుక్రవారం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యాలయానికి పిలిపించుకొని భారత్ నిరసన తెలిపింది. అమెరికా దాడులతో అంతర్జాతీయ జలాల్లో వాణిజ్య భద్రత, స్థిరత్వానికి ముప్పు ఎదురవుతోందంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ ఆందోళనలను అమెరికా నాయకత్వాన్ని తెలియజేయాలని.. ప్రాణనష్టాన్ని నివారించేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలని మీక్స్ను కోరింది. ఆయనకు భారత్ బుధవారం రాత్రి కూడా సమన్లు జారీ చేసింది.

భారతీయ నావికులున్న నౌకలపై అమెరికా దాడులను ఇరాన్ ఖండించింది. ఆ దాడులు అంతర్జాతీయ శాంతిభద్రతలకు ముప్పు కలిగిస్తాయని పేర్కొంది.

ముగ్గురు భారతీయుల మరణానికి అమెరికాను జవాబుదారీగా చేయాలని అంతర్జాతీయ సమాజానికి పిలుపునిచ్చింది. ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి 'ఎక్స్'లో ఈ మేరకు పోస్టు పెట్టారు. భారతీయ నావికులున్న నౌకలపై అమెరికా దాడులను ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ కూడా ఖండించారు. ఒమన్ తీరంలో అమెరికా దాడుల కారణంగా ముగ్గురు భారతీయ నావికులు మరణించిన అంశంపై ప్రధానమంత్రి మోదీ నోరు విప్పాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. మోడీ రాజీపడ్డ ప్రధాని అని, అలాంటి వ్యక్తి భరతమాత బిడ్డలను రక్షించలేరని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించాలని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి, జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## గృహహింస చట్టం కింద భర్తకు విధించిన శిక్ష రద్దు చేస్తూ సుప్రీంకోర్టు వ్యాఖ్య

**ఢిల్లీ, జూన్ 13 :** దాంపత్య జీవితంలో తలెత్తే చిన్న చిన్న కలతల కారణంగా భార్యాభర్తలు కొన్నాళ్లు మాట్లాడుకోకపోవడం సహజమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. కేవలం 13 రోజులు భార్యతో సంభాషించకపోయినంత మాత్రాన దానిని క్రూరత్వంగా భావించలేమని జస్టిస్ జె.కె.మహేశ్వరి, జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్ ధర్మాసనం పేర్కొంది. గృహ హింస చట్టం (ఐపీసీ సెక్షన్ 498ఎ) కింద భర్తకు విధించిన శిక్షను రద్దు చేసింది. అతనికి పాస్పోర్టు తిరిగి ఇచ్చేయాలని ఆదేశించింది. ఒమన్లో ఉన్న భర్త 13 రోజుల పాటు అలకవహించడం వల్లే పుట్టింట్లో ఉన్న భార్య ఆత్మహత్యకు పాల్పడిందన్న ప్రాసిక్యూషన్ వాదనను తిరస్కరించింది. 'భర్త కుటుంబ సభ్యులపై మోపిన వరకట్నం వేధింపుల ఆరోణలు నిరాధారమని కింది కోర్టులు తేల్చాయి. ఈ కేసులో గృహ హింసకు పాల్పడినట్లు ఇతరత్రా ఆధారాలేమీ లేవు. మాట్లాడకపోవడం కారణంగానే ట్రయల్ కోర్టు శిక్ష విధించడం, దీనిని మద్రాస్ హైకోర్టు సమర్థించడం సరికాదు' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

## శ్రీకృష్ణ ఆలయంలో మంత్రి పార్థసారథి ప్రత్యేక పూజలు..

(మొదటి పేజీ తరువాయి)

వరదరాజుల రెడ్డితో కలిసి సందర్శించిన మంత్రి కొలుసు పార్థసారథికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజార్చనలు, తీర్థప్రసాదాలు సమర్పించిన ఆలయ అర్చకులు అనంతరం ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని బొల్లవరం హౌసింగ్ లే అవుట్లను పరిశీలించి.. ఇళ్ల నిర్మాణ పురోగతిపై అధికారులతో సమీక్షించి.. లబ్దిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న మంత్రి కొలుసు పార్థసారథి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర షేక్ కార్పోఆరేషన్ ఛైర్మన్ ముక్తియార్, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ నల్లపోతుల నాగరాజు, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జకీర్ హుసేన్, స్థానిక నాయకులు రాఘవరెడ్డి, కొండారెడ్డి, శివ చంద్రరెడ్డి, కుతుబద్దీన్, జమ్మలమడుగు ఆర్డీవో శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసింది ఇరానే

(మొదటి పేజీ తరువాయి)

ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి 'ఎక్స్'లో ఈ మేరకు పోస్టు పెట్టారు. భారతీయ నావికులున్న నౌకలపై అమెరికా దాడులను ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ కూడా ఖండించారు. ఒమన్ తీరంలో అమెరికా దాడుల కారణంగా ముగ్గురు భారతీయ నావికులు మరణించిన అంశంపై ప్రధానమంత్రి మోదీ నోరు విప్పాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. మోడీ రాజీపడ్డ ప్రధాని అని, అలాంటి వ్యక్తి భరతమాత బిడ్డలను రక్షించలేరని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: మంత్రి కొల్లు రవీంద్ర

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకొని వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రతి వారం నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తోందన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేసేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతోందని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమానికి వచ్చిన అర్జీలను పరిశీలించి, పరిష్కారం సాధ్యమైన సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు అందిన 72 అర్జీలో 56 సమస్యలు పరిష్కార పరిధిలో ఉండగా, మిగిలిన 16 అంశాలు వివిధ శాఖల పరిధిలో ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు మొత్తం 408 అర్జీలు అందగా, వాటిలో 318 సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. మిగిలిన సమస్యలను కూడా సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. సామాజిక భద్రతా పెన్షన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రైతులకు అన్నదాత సుఖీభవ వంటి పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందన్నారు. అదేవిధంగా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించి పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తోందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నిరంతరం కృషి కొనసాగిస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

**అర్జీలలో కొన్ని:**

మచిలీపట్నం నగరంలోని వలందపాలెం, గంగులతోట రోడ్డులో ఉన్న మౌనిక గ్రీన్ సిటీ కాలనీ వాసులు తమ కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతిపత్రం సమర్పించారు. కాలనీలో సుమారు 125 కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ మురుగు నీటి పారుదల సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తరచూ విషజ్వరాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా రహదారులు దెబ్బతిన్నాయని, వీధి దీపాలు సరిగా పనిచేయడం లేదని తెలిపారు. కాలనీవాసుల సౌకర్యార్థం డ్రైనేజీ వ్యవస్థ, రహదారి మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటు వంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కాలనీ అధ్యక్షుడు లంకపల్లి రామచంద్రరావు విజ్ఞప్తి చేశారు. మచిలీపట్నం నగరంలోని మాచవరం ప్రాంతానికి చెందిన మోతుకూరి వెంకటేశ్వరమ్మ రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రకు వినతిపత్రం సమర్పించారు. 2023లో కుడికాలుకు శస్త్రచికిత్స జరిగినప్పటి నుంచి ఆరోగ్య పరిస్థితి పూర్తిగా క్షీణించిందని, ప్రస్తుతం ఇతరుల సహాయం లేకుండా నడవలేని స్థితిలో ఉన్నట్లు తెలిపారు. తనకు అండగా కుమారుడు మాత్రమే ఉన్నాడని, కుటుంబ పోషణతో పాటు వైద్య ఖర్చులు భరించడం కష్టంగా మారిందని పేర్కొన్నారు. ప్రస్తుతం అందుతున్న రూ.4 వేల పెన్షన్ జీవనోపాధికి సరిపోవడం లేదని, తన దయనీయ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని రూ.15 వేల ప్రత్యేక పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు లోగిశెట్టి వెంకటస్వామి, మధు, తలారి సోమశేఖర్, కే సుశీల తదితర నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వానికి చిరునామా డాక్టర్ మునుస్వామి



- సంతాప సభలో కొనియాడిన నేతలు

**తిరుపతి జూన్ 13 మనం న్యూస్;** స్విమ్స్ ఆసుపత్రి రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మునుస్వామి గారి సంతాప సభ నేడు యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో టెంకాయలు దామోదర్ అధ్యక్షతన జరిగింది. సంతాప సభలో పలువురు రాజకీయ పార్టీ నేతలు, ప్రముఖులు టిటిడి మాజీ పాలకమండలి సభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నదియా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాంగాటి గోపాల్ రెడ్డి, ఆర్ పి ఐ దక్షిణాది దేశాల నేత అంజయ్య, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి హరికృష్ణ, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, స్విమ్స్ సీనియర్ డాక్టర్ శివశంకర్, శ్వేత మాజీ డైరెక్టర్ భూమన్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ.. డాక్టర్ మునుస్వామి మరణాన్నిజీర్ణించుకోలేకపోతున్నామని, ఆయన చేసిన సేవలు వల్ల ఎంతో మంది ప్రాణాలతో బయటపడ్డారని కొనియాడారు. నిత్యం డబ్బు కన్నా సేవే ముఖ్యమనే భావజాలంతో తమ వృత్తిని కొనసాగించాడని పేర్కొన్నారు. ఆయన మరణం తీరని లోటు అని అన్నారు. ఒక ప్రజా వైద్యుడిగా ఆయన చేసిన సేవలు ప్రజల్లో నిలిచిపోయాయని అన్నారు. స్విమ్స్ ఆసుపత్రికి కీర్తి తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. డాక్టర్ మునుస్వామి తో ఉన్న అనుబంధాన్ని మాట్లాడిన నేతలు పంచుకున్నారు. అతని కుమారుడు కూడా మునుస్వామి డాక్టర్ అడుగుజాడల్లో నడిచి మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు టి. సుబ్రమణ్యం,ఎస్ .జయ చంద్ర, యుటీఎఫ్ నాయకులు పద్మజ, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సాయి లక్ష్మి,సిఐటియు నేతలు ఆర్ లక్ష్మి, పి బుజ్జి,బాలాజీ, సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్, మునుస్వామి గారి కుమారుడు, రామచంద్ర యాదవ్, లక్ష్మయ్య యాదవ్, రెడ్డప్ప, గంగులప్పా, సిపిఐ నాయకులు ఎం.డి రవి, తదితరులు పాల్గొన్నారు


# 23 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఏమైంది?

- కాణిపాకం దేవస్థానం ఉద్యోగాల్లో దళితులకు ప్రాధాన్యత కల్పించాలి:
- కేంద్ర మాజీ మంత్రి, చింతామోహన్



**కాణిపాకం జూన్13 మనం న్యూస్:** బిజెపి, ఓటమి ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంట్లో ఆర్థిక సంక్షోభం కనిపిస్తోందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ అన్నారు. శనివారం ఐరాల మండలం కాణిపాకం ఎస్సీ కాలనీలో ఆయన పర్యటించారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. చంద్రబాబు, జగన్ ప్రభుత్వ పాలనలో తాము ఎదుర్కొంటున్న కష్టాలను గ్రామస్తులు చింతా మోహన్ కు వివరించారు. ఈ సందర్భంగా చింతామోహన్ మీడియాతో మాట్లాడారు. గత 12 ఏళ్ల బిజెపి పాలనలో ప్రజలకు జరిగిన మేలు శూన్యమన్నారు. ప్రతి ఇంట్లో ఆర్థిక సంక్షోభం కపిస్తోందన్నారు. కనీసం వంద రూపాయలు కూడా లేకుండా దళితులు జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కాణిపాకం ఎస్సీ కాలనీలో దళితుల జీవితాలు చాలా కఠినంగా ఉన్నదన్నారు. ఎస్సీ కాలనీ నుంచి రాయి విసిరేసేంత దూరంలో ఆలయం ఉందన్నారు. కాణిపాకం ఎస్సీ కాలనీలో దళితులు ఆలయంలో ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ద్వారా చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. వయో పరిమితి విధించి, విధుల నుంచి తొలగించడం దారుణమన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు.


# స్విమ్స్‌లో నిరంతర వైద్య విద్యా కార్యక్రమం




**తిరుపతి జూన్ 13 మనం న్యూస్:** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) అనస్థీషియాలజి క్రిటికల్ కేర్ విభాగం ఆధ్వర్యంలో శనివారం శ్రీ పద్మావతి ఆడిటోరియం నందు నిరంతర వైద్య విద్యా కార్యక్రమం (సి.ఎం.ఇ) నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డ్బా రామ్ తెలియజేశారు.స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డ్బా ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ చెన్నై నుండి విచ్చేసిన డ్బా రవి క్రిష్ణ కళత్తూర్ అనస్థీషియాలజి క్రిటికల్ కేర్ విభాగాలను ఉద్దేశించి వారి అనుభవాలను, నైపుణ్యాలను వైద్య విద్యార్థినీలకు వివరిస్తారని, విద్యార్థులు మెరుగైన చికిత్స అందించడంలో ఈ సి.యం.ఇ ఎంతగానో ఉపయోగకరంగా వుంటుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా వైద్యులు తమ వృత్తిపరమైన అభివృద్ధిని కొనసాగించవచ్చునని తెలిపారు. ముఖ్య అతిధిగా సీనియర్ కన్సల్టెంట్ అనస్థీషియా పెయిన్, మెడిసిన్, ఫౌండర్, సి.ఇ.ఓ. ట్రిడెంట్ పెయిన్ క్లినిక్స్ చెన్నై నుండి విచ్చేసిన డ్బా రవి క్రిష్ణ కళత్తూర్ గారు ఇంటర్వెన్షనల్ పెయిన్ మేనేజ్మెంట్ అనే అంశంపై వివరిస్తూ వైద్యశాస్త్రంలో ఇది ఒక ప్రత్యేక విభాగం అని. ఇది పెద్ద శస్త్రచికిత్స అవసరం లేకుండా, నొప్పి సంకేతాలను వాటి మూలంవద్దనే అడ్డుకోవడానికి, టార్గెటెడ్ ఇంజెక్షన్లు లేదా సర్వ్ బ్లాక్ ల వంటి అతి తక్కువ హాని కలిగించే విధానాలను ఉపయోగించి దీర్ఘకాలిక నొప్పిని నిర్ధారించి, చికిత్స చేస్తుందని తెలిపారు. దీర్ఘకాలిక నొప్పికి చికిత్స విధానాలు గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి చెన్నై నుండి విచ్చేసిన డాక్టర్. రవి కృష్ణ, యూ.ఎస్. ఎ నుండి డాక్టర్. శ్రీనివాస్ చిరువూరి గార్లను స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డాక్టర్. ఆర్ వి కుమార్, కంట్రోలర్ ఎగ్జామినేషన్స్ డాక్టర్. శిల్పాకడియాల శాలవతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్.హరికృష్ణ, డాక్టర్. ప్రాణబంధు దాస్, డాక్టర్. మనోజ్ కృష్ణ, అనస్థీషియాలజి, క్రిటికల్ కేర్ విభాగం వైద్యులు, వైద్య విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోవిందనామ స్మరణల మధ్య వైభవోపేతంగా శ్రీ వేణుగోపాలస్వామివారి రథోత్సవం

- రుక్మిణి-సత్యభామ సమేతుడై భక్తులను అనుగ్రహించిన గోకులానందుడు



**తిరుపతి, జూన్13 మనం న్యూస్ః** కార్వేటినగరం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం నిర్వహించిన రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గోవింద నామస్మరణలు, మంగళ వాద్యాలు, భజన బృందాల కీర్తనల మధ్య స్వామివారు దివ్య రథాన్ని అధిష్టించి గ్రామ వీధుల్లో విహరించి భక్తులకు మంగళ దర్శనం ప్రసాదించారు. రథోత్సవంలో భక్తులు భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగగా, అడుగడుగునా కర్పూర హారతులతో స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు, కోలాటాలు, భజనలతో గ్రామమంతా ఆధ్యాత్మికోత్సాహంతో కళకళలాడింది. రథం యథాస్థానానికి చేరుకున్న అనంతరం వేదపారాయణం, ప్రబంధ పఠనం, శాత్తుమొర, హారతి కార్యక్రమాలు నిర్వహించారు.వేదాంత దృష్టిలో ఆత్మనే రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలు గుర్రాలు, విషయాలు వీధులుగా భావిస్తారు. ఈ రథోత్సవం ద్వారా శరీరానికి అతీతమైన ఆత్మస్వరూపాన్ని గ్రహించి ఆత్మానాత్మ వివేకాన్ని పెంపొందించుకోవాలనే గొప్ప తాత్త్విక సందేశాన్ని స్వామివారు భక్తులకు అందిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి 7 గంటలకు శ్రీ వేణుగోపాలస్వామివారి అశ్వవాహన సేవ భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చెంగల్రాయులు, ఆలయ అధికారులు, అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నేడు చక్రస్నానం ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాల ముగింపు బ్రహ్మోత్సవాల చివరి రోజైన ఆదివారం ఉదయం 7.30 నుంచి 9.45 గంటల వరకు చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు ధ్వజావరోహణం జరగడంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

# ప్రజల ఆదరాభిమానాలే ఈ సభకు నిదర్శనం

- ప్రధాని నరేంద్ర మోడీ సహాయం మరువలేనిది
- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్



**తిరుపతి ప్రెస్ క్లబ్ జూన్ 13 మనం న్యూస్:** ఎన్ డి ఏ కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,బీజేపీ అధ్యక్షులు మాధవ్,టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖామంత్రి నారా లోకేష్,ఈ రెండు సంవత్సరాల పాలన సభకు విచ్చేసిన నాయకులకు,పార్టీ కార్యకర్తలు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.ఎప్పుడు జరగని విధంగా సభ భారీ ఎత్తున విజయం సాధించిందని, ప్రజలఆదరభిమానాలే ఈ సభ విజయానికి నిదర్శనమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్రయాదవ కార్పొరేషన్ చైర్మన్, గొల్ల నరసింహ యాదవ్ అన్నారు.శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రెండు సంవత్సరాల కూటమి పాలన ప్రజల నమ్మకానికి,రాష్ట్ర అభివృద్ధికి,పేదల సంక్షేమానికి అద్ధం పడుతుందని అన్నారు. గత పాలకుల విధ్వంసం నుండి,వెంటిలేటర్ మీద ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను, వ్యవస్థలను ఎన్డీఏ ప్రభుత్వం పట్టాలెక్కించిందని తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 65 కోట్లకు పైగా నిధులను లబ్ధిదారులకు నేరుగా అందించామని,శక్తి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నామనిఅన్నారు.అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు ఏడాదికి 20వేలు పెట్టుబడి సహాయం అందిస్తూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే నిధులు జమ చేస్తున్నామనితెలిపారు. నిరుద్యోగుల కల సహకారం చేస్తూ ఉపాధి కల్పన ద్వారా మెగా డీఎస్సీ నిర్వహించి, 15941 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి,5757 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి పక్రియను ముమ్మరం చేశామని,ఉద్యోగులకు పాత బకాయిలు 21 కోట్లమేర క్లియర్ చేశామని అన్నారు.

# ప్రసూతి ఆసుపత్రిలో అరుదైన శాస్త్ర చికిత్స



**తిరుపతి, జూన్ 13, మనం న్యూస్ః** ఎస్ వి వైద్య కళాశాల, ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ ప్రమీల దేవి, ఆధ్వర్యంలో 30స25స30 సెం.మీ. భారీ అండాశయ కణితిని విజయవంతంగా తొలగించారు. ప్రసూతి ప్రభుత్వ ఆసుపత్రి, మరో అరుదైన మరియు క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించబడింది. పుత్తూరుకు చెందిన శ్రీమతి పాపమ్మ (భర్త: మణి) పొత్తికడుపు విపరీతంగా ఉబ్బడం, అసౌకర్యం వంటి లక్షణాలతో ఆసుపత్రిని ఆశ్రయించగా, పరీక్షల్లో ఆమెకు 30స25స30 సెం.మీ. పరిమాణంలో ఉన్న భారీ 'సీరస్ సిస్టాడెనోమా' ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు ప్రసూతి-స్త్రీరోగ విభాగాధిపతి డా. ప్రమీలాదేవి, విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్సలో అసోసియేట్ ప్రొఫెసర్ డా. భువనేశ్వరి , అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా. బాలాజీ మరియు డా. దీప కీలక పాత్ర పోషించారు.అంతటి భారీ కణితిని సురక్షితంగా తొలగించడంలో అనస్థీషియాలజీ విభాగం విశేష సహకారం అందించింది. అనస్థీషియాలజీ విభాగాధిపతి డా. టి. పద్మ, పర్యవేక్షణలో, ప్రొఫెసర్ డా. జీవన్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. బృంద రోగికి అత్యుత్తమ అనస్థీషియా సేవలు అందించి శస్త్రచికిత్స విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండి సంతృప్తికరంగా కోలుకుంటున్నారు అని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ప్రసూతి వైద్యశాల సూపరిటెండెంట్ డాక్టర్ ప్రమీల దేవి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వైద్య విద్య, పరిశోధన, ప్రజారోగ్య సేవలలో రాష్ట్రవ్యాప్తంగా విశిష్ట సేవలు అందిస్తున్నాయని, అత్యాధునిక వైద్య సదుపాయాలు మరియు నిపుణులైన వైద్య బృందంతో క్లిష్టమైన శస్త్రచికిత్సలను కూడా విజయవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య సేవలను అందిస్తున్నామని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు ప్రసూతి-స్త్రీరోగ విభాగాధిపతి డా. ప్రమీలాదేవి తెలిపారు. ఈ సందర్భంగా అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు, మాట్లాడుతూ ఈ అరుదైన శాస్త్ర చికిత్స చేసిన బృందాన్ని అభినందించారు, ఇలాంటి శాస్త్ర చికిత్సలు పేద రోగులకు మెరుగైన సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలను పేద రోగులకు మనం అందించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులలో నిర్వహిస్తే లక్షలాది రూపాయలు ఖర్చు అయ్యే ఈ అరుదైన శస్త్ర చికిత్సను ప్రభుత్వ డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఉచితం గా నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసూతి ఆసుపత్రి వైద్య బృందము మరియు పీజీ వైద్య విద్యార్థిని, విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది, తదుతరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియలో గందరగోళం నివారించాలి

- వైఎస్సార్సీపి సమన్వయకర్త ఎస్. నిసార్ అహమద్



**మదనపల్లె జూన్ 13,మనంన్యూస్:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై ప్రజలు భయపడనవసరం లేదు కానీ అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. నిసార్ అహమద్ నేడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది అయిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల యంత్రాంగంపై ఉందన్నారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో బూత్ లెవల్ అధికారులకు తగిన శిక్షణ, స్పష్టమైన మార్గదర్శకాలు అందించాలని లేకపోతే నామమాత్రపు శిక్షణతో క్షేత్రస్థాయికి పంపడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు.ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లను అనుసంధానించే ప్రక్రియల్లో పొరపాట్లు చోటుచేసుకోవడం,ఈఆర్ యంఎస్ లో డేటా నమోదు సమస్యలు, యాప్లలో సాంకేతిక లోపాలు, విధివిధానాలపై స్పష్టత లేకపోవడం వల్ల అర్హులైన ఓటర్ల వివరాలు తప్పుగా నమోదయ్యే ప్రమాదం కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి వి ఎస్ రెడ్డి, పట్టణ బూత్ కమిటీ అధ్యక్షులు ఎన్. నవాజ్, మదనపల్లె రూరల్ మండలం బూత్ కమిటీ అధ్యక్షులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి, ప్రసాద్ బాబు, ఈశ్వర్ నాయక్, యూనస్, వేణుగోపాల్, కేశవ యాదవ్, జావేద్, కొత్తపల్లి నాగార్జున నాయుడు, వాడిగల శ్రీకాంత్, మధు, షేక్ జబి , మొహమ్మద్ ఖాన్, ఖిజ్రి, ఫిరోజ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# నేర రహిత సమాజమే ధ్యేయం



- జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు..

**మదనపల్లి జూన్ 13 మనంన్యూస్ :** నేటి సమాజంలో సాంకేతికత పెరిగేకొద్దీ నేరాల స్వరూపం కూడా మారుతున్న నేపథ్యంలో, ప్రజలను అప్రమత్తం చేస్తూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా పోలీసు యంత్రాంగం విస్తృత అవగాహన కార్యక్రమాలను చేపట్టిందని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు వెళ్లిన పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలతో మమేకమై వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారని ఆయన వివరించారు. జిల్లాలోని పలువురు పోలీస్ అధికారులు అవగాహనా కార్యక్రమం లు చేపట్టారు. ముఖ్యంగా సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని ప్రజలను హెచ్చరించారు. తెలియని లింకులు క్లిక్ చేయడం, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్కు స్పందించి వ్యక్తిగత వివరాలు లేదా బ్యాంకింగ్ సమాచారాన్ని పంచుకోవడం వల్ల తీవ్రంగా నష్టపోతారని పోలీసులు వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లో యువతను పెడదోవ పట్టిస్తున్న గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగంపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. మత్తు పదార్థాలకు బానిసలయ్యే ప్రమాదాలు, వాటివల్ల కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి గురించి వివరించి, యువత క్రీడలు, చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. సమాజంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మహిళల భద్రత, బాల్య వివాహాల నిర్మూలన, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. చిన్న పిల్లలకు 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్' గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతో పాటు, చైన్ స్నాచింగ్, అటెన్షన్ డైవర్షన్ వంటి నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు.రోడ్డు భద్రత విషయంలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించిన పోలీసులు, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే ప్రమాదాలను వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం బాధ్యతాయుత పౌరుడిగా ప్రతి ఒక్కరి కర్తవ్యమని గుర్తు చేశారు. గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను తెలియజేస్తూ, వీటి వల్ల నేరాల నియంత్రణ సులభమవుతుందని చెప్పారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు లేదా అనుమానాస్పద వ్యక్తులు, చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే 112, 100 నంబర్లకు లేదా సైబర్ మోసాల విషయంలో 1930 నంబర్కు గంజాయి ఇతర మాదకద్రవ్యాల సమాచారం కోసం ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే నేర రహిత అన్నమయ్య జిల్లాను నిర్మించగలమని పోలీసులు భరోసా ఇచ్చారు.

# డీఎస్సీపై బహిరంగ చర్చకు డుమ్మా కొట్టిన వైసీపీ

- డీఎస్సీ నియామకంపై అర్థవంతమైన చర్చకు...టీడీపీ సెంట్రల్ ఆఫీస్ ద్వారా సవాల్ విసిరిన కూటమి
- పూర్తి వివరాలతో చర్చకు వచ్చిన ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్, శాప్ చైర్మన్ రవినాయుడు...కూటమి శ్రేణులు
- చర్చకు సిద్ధమంటూ
- ప్రెస్ క్లబ్ వద్ద 2 గంటసేపు ఎదురుచూసిన కూటమి శ్రేణులు
- పత్తాలేని వైసీపీ శ్రేణులు



**తిరుపతి ప్రెస్ క్లబ్ మే 13 మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ నియామకం లేని ఆరోపణలు చేసిన వైసీపీ నాయకులకు చర్చికి సిద్ధమా అంటూ సవాల్ చేసినా వైసిపి నాయకులు అబాండాలు వేస్తారు తప్ప చర్చకు హాజరు కాలేదని అబద్ధపు ఆరోపణలతో నిరుద్యోగుల్లో ఆందోళన సృష్టిచడం తప్పు....వాస్తవాలపై చర్చకు వచ్చే దమ్ము వైసిపీకు లేదన్న కూటమి నేతలుఅన్నారు డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై ఈ రోజు ఎమ్మెల్సీ కంచెర్ల శ్రీకాంత్ శాప్ చైర్మన్ రవి నాయుడు తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కంచెర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలు, రాజకీయ దురుద్దేశపూరితమైనవని స్పష్టం చేశారు. కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించిన 16,347 మంది అభ్యర్థులు వారి కుటుంబాల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతకు హామీ ఇచ్చిన జాబ్ క్యాలెండర్ను జగన్ ప్రభుత్వం అమలు చేయలేదని, ఉద్యోగాల కోసం సిద్ధమైన వేలాది మంది యువత తీవ్ర నిరాశకు గురయ్యారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పారదర్శకంగా డీఎస్సీ నిర్వహించి వేలాది ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలిపారు. స్పోర్ట్స్ కోటా నియామకాల విషయంలో కూడా పూర్తి స్థాయి ధృవీకరణ ప్రక్రియ అనంతరమే ఎంపికలు జరిగాయని, అర్హత కలిగిన అభ్యర్థులకే ఉద్యోగాలు లభించాయని స్పష్టం చేశారు. నియామకాల్లో అవినీతి జరిగి ఉంటే ఖాళీ పోస్టులు మిగిలి ఉండేవి కాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి వేగంగా జరుగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేయడం ప్రతిపక్ష హక్కు అయినప్పటికీ, నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకుని నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలని వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కంచెర్ల శ్రీకాంత్ సూచించారు. అనంతరం శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించామని, టీసీఎస్ ఇఒఎన్ సాంకేతిక వ్యవస్థ ద్వారా పరీక్షలు నిర్వహించడంతో పాటు ప్రశ్నాపత్రాలను ఎన్క్రిప్టెడ్ విధానంలో భద్రపరిచినట్లు వివరించారు. ప్రతి అభ్యర్థికి వేర్వేరు ప్రశ్నల క్రమం అందేలా రాండమైజేషన్ అమలు చేశామని, బహుళస్థాయి భద్రతా వ్యవస్థల కారణంగా పేపర్ లీకేజీకి ఎలాంటి అవకాశం లేదని స్పష్టం చేశారు. డీఎస్సీ నియామకాలపై వచ్చిన ప్రతి అభ్యంతరానికి అధికారులు, శాఖాధిపతులు మరియు ప్రభుత్వం ఇప్పటికే ఆధారాలతో సమాధానాలు ఇచ్చినప్పటికీ, వైసీపీ నేతలు మళ్లీ అదే ఆరోపణలు చేయడం రాజకీయ ప్రయోజనాల కోసమేనని విమర్శించారు. తిరుపతిలో నిర్వహించిన బహిరంగ సవాల్కు వైసీపీ ప్రతినిధులు హాజరుకాకపోవడం వారి ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని నిరూపించిందన్నారు.

# శ్రీ మఠంలో సీఎం చంద్రబాబు వ్యక్తిగత వైద్యులు డాక్టర్ రావు

**మంత్రాలయం ,జూన్ 13,మనం న్యూస్ః** ఆధ్యాత్మిక క్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనార్థం ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు వ్యక్తిగత వైద్యులు డాక్టర్ గుర్రాజరావు శనివారం మంత్రాలయంకు వచ్చారు. వీరికి మంత్రాలయం టిడిపి మండల కన్వీనర్ పన్నగా వెంకటేష్ స్వామి స్వాగతం పలికారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని , ప్రత్యేక పూజలు చేసి, మంగళహారతి ఇచ్చారు .

అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బ ందావనాన్ని దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు.వారి వెంట కోసిగి సిఐ మంజూనాథ్ ,మంత్రాలయం ఎస్సై మల్లికార్జున, టిడిపి నాయకులు వట్టప్ప నరసింహ, తదితరులు ఉన్నారు



## రహస్యం

నీదగ్గరున్నంత వరకే
ఏదైనా రహస్యం
మరో చెవికి చేర్చావా
అవుతుందది అపహాస్యం
గుట్టుగా వుంచు అని నువ్వు చెప్పినా
ఒక్కోసారి దిక్కులన్నీ పిక్కటిల్లేలా
గట్టిగా అరచి మరీ చెప్తారు సుమా...!
శత్రువు కాదు నీ మిత్రువే... హు..హు..!!
ఆ సమయాన పంచభూతాలు
ఏకమైనా రహస్యాన్ని ఆపలేవు
హాస్యాన్ని జోస్యంగా మార్చనూలేవు
హృదయంలో ఉండాల్సిన ఉందనీ..
తొందరపడకు.. అతిగా ఎవరిని నమ్మకు

నీతో బావున్నప్పుడు స్నేహితులు
ఏదైనా చెడిందా వేస్తారు నిందలు
నీతో సందు సందు తిరిగినవారు
నీ ప్రతి కదలిక తెలిసిన వారు
కదా అని నీ రహస్యాల్ని పంచుకోకు
ప్రమాదాన్ని కొని తెచ్చుకోకు మిత్రమా...!
ఎవ్వరూ శాశ్వతం కాదు ఏదీ శాశ్వతం కాదు

**- వాసి జ్యోత్స్న**
9866843005

## పరిహారం

ఎండిన చేదబావిలో
రాలుతున్న కన్నీటిబొట్లు
బొట్టు బొట్టుకీ మధ్య
కరాళ నృత్యం చేస్తున్న కరువు
గొంతులో తుఫాను బీభత్సం
డొక్కలో ఆకలి సుడులుజ

నూదిమొన వంటి బూఆశబూ కానరాక
నిరాశ నిలువునా పాతిపెట్టిన చెట్టయింది
ఎండిన చెట్టుకొమ్మలకు వేలాడుతున్న కాలం
కరువు కళేబరం మీద వాలిన గద్ద
పరిహారానికి ఆకాశంలో గిరిగీలు కొడుతోంది

**- కోడం పవన్ కుమార్**
9848992825

**ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు**
**manamlekhalu@gmail.com**
**మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.**
**– ఎడిటర్**

# అన్నదాతల సాధికారత - అవలోకనం

గత దశాబ్దకాలంగా భారత వ్యవసాయ రంగం రైతుల సాధికారతలో అపూర్వమైన పురోగతిని సాధించింది. ఈ పురోగతి కేవలం సంక్షేమ పథకాలకు మాత్రమే పరిమితం కాకుండా, ఉత్పాదకత, ఆదాయ భద్రత, మార్కెట్ ప్రాప్యత, మౌలిక సదుపాయాలు మరియు సంస్థాగత సామర్థ్యం వంటి అంశాల్లో విస్తరించింది. పెరిగిన వ్యవసాయ ఉత్పత్తి, విస్తరించిన నీటిపారుదల సౌకర్యాలు, మెరుగైన రుణ సదుపాయాలు, బలమైన పంట బీమా కవరేజ్, అనుబంధ రంగాల అభివృద్ధి ఈ మార్పుకు ప్రధాన కారణాలు. అంతేకాకుండా, కనిష్ఠ మద్దతు ధర ఆధారిత కొనుగోలు వ్యవస్థలు రైతులకు మార్కెట్ భద్రతను కల్పించి, గిట్టుబాటు ధరలను అందిస్తున్నాయి. డిజిటల్ వేదికలు, సహకార సంఘాలు, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ మరియు వాతావరణ అనుకూల వ్యవసాయ కార్యక్రమాలు కొత్త అవకాశాలను సృష్టించాయి. ఈ పరిణామాలన్నీ ఆధునిక, సాంకేతికత ఆధారిత మరియు రైతు-కేంద్రిత వ్యవసాయ వ్యవస్థ వైపు దశలవారీ మార్పును సూచిస్తున్నాయి.

భారత వ్యవసాయ రంగం దేశ మొత్తం స్థూల విలువ జోడింపులో సుమారు 18 శాతం వాటా కలిగి ఉంది. 2014-15 సంవత్సరంలో ఈ రంగం ఎఅ సుమారు ₹20.9 లక్షల కోట్లుగా ఉండగా, 2023-24 నాటికి ఇది 48.7 లక్షల కోట్లకు పెరిగింది. ఇది వార్షిక సమ్మిళిత వృద్ధి రేటు 8.83 శాతాన్ని సూచిస్తుంది. ప్రత్యేకించి పంటల రంగం ఎఅ 12,92,874 కోట్ల నుండి ₹26,52,891 కోట్లకు ద్విగుణమైంది. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక మద్దతు కూడా గణనీయంగా పెరిగింది. వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ బడ్జెట్ 2013-14లో ₹27,663 కోట్లుగా ఉండగా, 2026-27 నాటికి అద్ది ₹1,40,528 కోట్లకు చేరింది. ఈ పెరుగుదల వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరియు ఉత్పత్తి విస్తరణకు బాగా దోహదపడింది.

దేశంలో మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి 2013-14లో 265.05 మిలియన్ టన్నులుగా ఉండగా, 2024-25 నాటికి 357.73 మిలియన్ టన్నులకు పెరిగింది. బియ్యం ఉత్పత్తి 150.18 మిలియన్ టన్నులకు చేరుకోవడం ద్వారా దాదాపు 42 శాతం వృద్ధిని నమోదు చేసింది. గోధుమ ఉత్పత్తి 117.94 మిలియన్ టన్నులుగా, మొక్కజొన్న ఉత్పత్తి 43.40 మిలియన్ టన్నులుగా నిలిచింది - ఇది మొక్కజొన్నలో 79 శాతం అదనపు వృద్ధిని చూపిస్తుంది. పప్పుధాన్యాలు, మిల్లెట్స్ (శ్రీ అన్నం) వంటి పంటల ఉత్పత్తి కూడా గణనీయంగా పెరిగింది. నూనెగింజల రంగంలో కూడా ప్రగతి సాధించారు - 27.51 మిలియన్ టన్నుల నుండి ఉత్పత్తి 42.99 మిలియన్ టన్నులకు చేరుకుంది, దీనివల్ల దిగుమతులపై ఆధారపడటం తగ్గింది. ఉద్యానవన పంటల ఉత్పత్తి 280.70 మిలియన్ టన్నుల నుండి 369.05 మిలియన్ టన్నులకు పెరిగింది, ఇది అధిక విలువ కలిగిన పంటల వైపు రైతుల మార్పును ప్రతిబింబిస్తుంది.



కనిష్ఠ మద్దతు ధర వ్యవసాయ ఉత్పత్తులకు ముందుగా నిర్ణయించిన ధరను హామీ ఇస్తుంది. ప్రస్తుతం 22 పంటలకు MSP ప్రకటించబడుతోంది. 2018-19 నుండి ఉత్పత్తి వ్యయానికి కనీసం 50 శాతం అధికంగా ₹ నిర్ణయించ బడుతోంది. ప్రభుత్వ కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయి. 2004-2014 మధ్య 698.7 మిలియన్ టన్నుల కొనుగోళ్లు జరగగా, 2014-2026 మధ్య 1,229.2 మిలియన్ టన్నులకు పెరిగాయి. ఇది దాదాపు 76 శాతం వృద్ధి. MSP ద్వారా రైతులకు అందిన మొత్తం విలువ 26.32 లక్షల కోట్లకు చేరింది (2014-2026 వరకు), ఇది గత దశాబ్దం కంటే 3.5 రెట్లు ఎక్కువ.

రుణాల విస్తరణ విషయానికొస్తే, కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రైతులకు తక్కువ వడ్డీతో రుణ సౌకర్యం అందుతోంది. 2013-14లో 6.46 కోట్ల ఖాతాలు ఉండగా, 2024-25లో 7.81 కోట్ల ఖాతాలకు పెరిగాయి. మొత్తం రుణ పరిమాణం 4.26 లక్షల కోట్ల నుండి 10.20 లక్షల కోట్లకు పెరిగింది. గ్రౌండ్ లెవల్ క్రెడిట్ కూడా 7.30 లక్షల కోట్ల నుండి 28.67 లక్షల కోట్లకు పెరిగింది, ఇది వ్యవసాయ రంగానికి ఆర్థిక బలం ఎంతగా పెరిగిందో స్పష్టం చేస్తుంది. రైతుల సామాజిక భద్రత కోసం PM&Kisan Maandhan Yojana ద్వారా చిన్న మరియు సన్నకారు రైతులకు 60 ఏళ్ల తరువాత నెలకు 3,000 పెన్షన్ అందుతుంది. 2026 నాటికి దాదాపు 24.95 లక్షల రైతులు ఈ పథకంలో చేరారు. వనరుల సమర్థ వినియోగం మరియు స్థిరమైన వ్యవసాయంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. PMKSY ద్వారా సాగునీటి విస్తరణ 49.3 శాతం నుండి 55 శాతానికి పెరిగింది. 6.85 లక్షల సీడ్ విలేజ్లు ఏర్పాటు చేయబడ్డాయి. 26 కోట్ల సాయిల్ హెల్త్ కార్డులు జారీ చేయగా, 8,313 మట్టి పరీక్షా ప్రయోగశాలలు పనిచేస్తున్నాయి. జైవిక వ్యవసాయం కింద PKVY ద్వారా 18.84 లక్షల హెక్టార్లు, సహజ వ్యవసాయం ద్వారా 9 లక్షల హెక్టార్లు కవర్ చేయబడ్డాయి. క్లైమేట్-స్మార్ట్ వ్యవసాయంలో 2,996 వాతావరణ అనుకూల పంట వేరియంట్లు విడుదలయ్యాయి, 448 గ్రామాల్లో క్లైమేట్ రెసిలియంట్ మోడల్స్ అమలవుతున్నాయి, 1.04 లక్షల సమగ్ర వ్యవసాయ వ్యవస్థలు అభివృద్ధి చేయబడ్డాయి.

పునరుత్పాదక ఇంధనం మరియు వ్యవసాయ కలయిక కోసం PM&KUSUM పథకం ద్వారా సౌర వ్యవసాయ పంపులు మరియు విద్యుత్ ఉత్పత్తి ప్రోత్సహించబడుతోంది. 21.77 లక్షల రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందగా, 10 లక్షలకుపైగా సౌర పంపులు ఏర్పాటు చేయబడ్డాయి. 13 లక్షల గ్రిడ్ కనెక్టెడ్ పంపులు సౌరీకరించబడ్డాయి. మార్కెట్ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ద్వారా 84,202 కోట్ల రుణాలు మంజూరు చేయబడగా, 1.68 లక్షల ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి.

ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ కూడా విశేషంగా అభివృద్ధి చెందింది. ఈ రంగం ఎఅ 1.34 లక్ష కోట్ల నుండి 2.24 లక్ష కోట్లకు పెరిగింది. 165 ప్రాజెక్టులు PLISFPI కింద ఆమోదించబడగా, 4,04,062 సూక్ష్మ ఆహార పరిశ్రమలకు మద్దతు అందించబడింది. పశుసంవర్ధక, మత్స్య మరియు అనుబంధ రంగాలు కూడా వేగంగా అభివృద్ధి చెందాయి. పాలు ఉత్పత్తి 146.31 మిలియన్ టన్నుల నుండి 247.87 మిలియన్ టన్నులకు, గుడ్ల ఉత్పత్తి 78.48 బిలియన్ నుండి 149.11 బిలియన్కు, మత్స్య ఉత్పత్తి 9.58 నుండి 19.78 మిలియన్ టన్నులకు పెరిగింది. తేనె ఉత్పత్తి 0.081 నుండి 0.152 మిలియన్ టన్నులకు, ఎథనాల్ ఉత్పత్తి 38 కోట్ల లీటర్ల నుండి 904 కోట్ల లీటర్లకు పెరిగి, 20 శాతం ఎథనాల్ మిశ్రమం లక్ష్యం సాధించబడింది.

వ్యవసాయ ఎగుమతులు ₹ 37.29 బిలియన్ నుండి ₹ 51.1 బిలియన్‌కు పెరిగాయి. ప్రాసెస్డ్ ఫుడ్ ఎగుమతుల వాటా 13.7 శాతం నుండి 20.4 శాతానికి పెరగడం విలువ ఆధారిత వ్యవసాయ వృద్ధిని సూచిస్తుంది. డిజిటల్ వ్యవసాయం కింద 7.63 కోట్ల రైతు ఐడిలు సృష్టించబడగా, 23.5 కోట్ల పంట ప్లాట్లు డిజిటలైజ్ చేయబడ్డాయి. Kisan&Mitra ద్వారా 95 లక్షల ప్రశ్నలకు సమాధానం అందించబడింది. డ్రోన్ టెక్నాలజీ, పశు-పంట పర్యవేక్షణ వ్యవస్థలు కూడా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. రైతు శిక్షణ మరియు విస్తరణ సేవలలో 731 KVKË ద్వారా 58 లక్షల రైతులకు, ATMA ద్వారా 1.27 కోట్ల రైతులకు శిక్షణ అందించబడింది. ఈ విధానాలన్నింటి ఫలితంగా భారత వ్యవసాయ రంగం ఉత్పాదకత, ఆదాయం, సాంకేతికత మరియు స్థిరత్వం పరంగా గొప్ప మార్పును అనుభవించింది. రైతుల సాధికారతకు ప్రభుత్వ విధానాలు కీలక పాత్ర పోషించాయి. వ్యవసాయం ఇప్పుడు మరింత బలమైన, డిజిటల్ మరియు మార్కెట్-కేంద్రిత వ్యవస్థగా మారుతోంది.

**- డా. ఏలూరి యాదయ్య**

# ఒంటరితనాన్ని ఓడించలేమా !



ఒంటరితనం ఓ మానసిక భావోద్వేగ ప్రక్రియ. కొందరికి ఒంటరితనం లేదా ఏకాంతం ఓ అద్భుత అవకాశంగా నిలిస్తే మరి కొందరిలో ఒంటరితనం ఓ అవాంఛనీయ అనారోగ్యకర సమస్యగా నిలుస్తున్నది. దాదాపు 50 శాతం జనాభా అంతర్ముఖులుగా ఒంటరితనాన్ని కోరుకుంటారు, అనారోగ్యాల బారిన పడతారు. కొందరికి ఒంటరితనం వరమయితే మరి కొందరికి అది శాపంగా మారుతోంది. పరిమిత ఒంటరితనం శారీరక, మానసిక వికాసానికి, సానుకూల భావనలు జనించడానికి దోహదపడుతుంది. మితి మీరిన ఒంటరితనం ప్రమాదకరంగా మారి చివరికి ప్రాణాంతకం కూడా అవుతుంది. ఒంటరితనాన్ని మనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలు చేస్తే అది వ్యక్తి సంపూర్ణ శ్రేయస్సుకు ఉపకరిస్తుంది. ఒంటరితనానికి, ఏకాంతవాసానికి తేడా ఉన్నది. ఒంటరితనం అనేది ఒక భావోద్వేగ ప్రతికూల స్థితి. తాను ఇతరులతో కనెక్ట్ కావాలని కోరుకున్నప్పటికీ, వారి చుట్టు ఎవరూ లేరని భావించడాన్ని ఒంటరితనం అనవచ్చు. ఏకాంతం అనేది ఒక వ్యక్తి కావాలని ఒంటరిగా ఉండడం, తమ చుట్టు పక్కలకు దూరంగా ఉంటూ ఆలోచనలు చేయడం అని అర్థం చేసుకోవాలి. ఏకాంతం అనేది ఒక ఆశావహ ప్రయోజనకర మానసిక స్థితి.

ఒంటరితనం అనేది రుగ్మతగా మారితే అత్యంత ప్రమాదకరం అవుతుందని, దాని పట్ల ప్రజలకు కనీస పరిజ్ఞానం అందించడానికి ప్రతి ఏట 09 నుంచి 15 జూన్ వరకు ఒంటరితనం అవగాహన వారోత్సవాలు లేదా లోన్లీనెస్ అవేర్నెస్ వీక్ పాటించడం జరుగుతోంది. 2026 ఒంటరితనం అవగాహన వారం ఇతివృత్తంగా ఒంటరితనానికి వ్యతిరేకంగా గళం విప్పుదాం అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తారు. సహజమైన మానవ భావోద్వేగ ఒంటరితనం పట్ల ప్రజల్లో కళంకంగా భావించబడుతున్న వేళ దానిని అధిగమించడానికి పౌర సమాజం కూడా కృషి చేయాలి. ఒంటరితనం పట్ల నిర్భయంగా, బహిరంగంగా చర్చలు చేయాలి. ఒంటరితనం



వలయంలో చిక్కిన అభాగ్యులతో మాట్లాడుతూ వారితో మానవ సంబంధాలు, సంభాషణలు పెరిగే విధంగా చూద్దాం.

నిశ్శబ్ద రుగ్మతగా సమాజంలో వ్యాపిస్తున్న ఒంటరితనాన్ని ఒక దురాచారంగా లేదా ప్రతిష్టకు మచ్చగా నిలుస్తున్న వేళ దాని పట్ల అవగాహన కల్పించడం జరగాలి. దీర్ఘకాలం పాటు ఒంటరితనాన్ని అనుభవించిన వారిలో తీవ్రమైన అనారోగ్యాలు కలుగుతాయి. ఒంటరితనం హద్దులు మీరితే మతిమరుపు, హృదయనాళ అనారోగ్య సమస్యలు, స్ట్రోక్, నిరాశ, ఆందోళన, అకాల మరణాలు, అలసట, ఆత్మన్యూనత భావం, మానసిక ఒత్తిడి లాంటి అనారోగ్యాలు కలుగుతాయి. ఒంటరితనం ఫలితంగా శారీరక, మానసిక, భావోద్వేగ, సామాజిక ప్రతికూలతలతో పాటు మానవ సంబంధాల సమస్యలు ఉత్పన్నం అవుతాయి.

కొందరు వ్యక్తుల్లో ఒంటరితనం లేదా ఏకాంతవాసం పలు ప్రయోజనాలను కూడా కలిగిస్తుంది. వ్యక్తిగత ఎదుగుదల, ఆత్మ విమర్శ చేసుకునే అవకాశం, గత లోపాలను సరిదిద్దుకునే ఆలోచనలు, రేపటి ప్రణాళికల రచనలు, తనలోని బలాలు/బలహీనతలను విశ్లేషించుకునే సదవకాశం, లక్ష్యాసాధన మార్గాల అన్వేషణలు, తన గూర్చి తాను ఆలోచించుకోవడం, సృజనశీల ఆలోచనలు, ఉత్పత్తికి ఊతం, ఏకాగ్రత పెరుగుదల, ఇతరుల ప్రభావాలకు దూరంగా స్వతంత్ర భావాలకు పట్టం కట్టడం, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, సమతుల సామాజిక సంబంధాల్లో ప్రగతి, ఆత్మ విమర్శకు అవకాశం, విశ్రాంతి దొరకడంతో రేపటికి శక్తిని కూడగట్టుకోవడం లాంటి అనేక ప్రయోజనాలు ఒంటరితనానికి లేదా ఏతడకాంతవాసానికి ఉంటాయి.

**ఒంటరితనాన్ని ఓడించడం ఎలా ?**

ఒంటరితనాన్ని ఓడించి చురుకుగా, సరదాగా సమాజంతో మమేకం అవుతూ జీవితాన్ని ఆస్వాదించడానికి కొని చిట్కాలను తెలుసుకుందాం. మిత్రులు, బంధువులు, కుటుంబ సభ్యులతో కలివిడిగా ఉండడం, చొరవ తీసుకొని ఇతరులతో మాట్లాడడం, మన అభిరుచులకు తగిన బంధువులు/మిత్రులతో ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ వేదికల్లో గడపడం, మనకు ఇష్టమైన పనులను చేసి ఆలడనందాన్ని పొందడం, మన భావాలను దగ్గరి వారితో పంచుకోవడం/పరిష్కార మార్గాలను తెలుసుకోవడం, ఒంటరిగా, ముభావంగా ఉండే వారికి దగ్గర కావడం లాంటి చర్యలు ఒంటరితనమనే రుగ్మతను దూరం చేస్తాయి. ఒంటరితనాన్ని పరిమితం చేస్తూ, పౌర సమాజంతో దగ్గరవుతూ, సంతోష సాగరంలో మునుగుతూ, జీవితాన్ని సుసంపన్నం చేసుకుంటూ, ఎంపిక చేసుకున్న లక్ష్యాలను అధిగమిస్తూ, అందరి మన్ననలు పొందుతూ, చలాకీగా ప్రవర్తిస్తూ ఆయుకారోగ్యాలతో జీవితాంతం ఆనందంగా ఉందాం, ఆనందాన్ని పంచుదాం.

**(9-15 జూన్ 'ఒంటరితనం' అవగాహన వారోత్సవాలు)**

**- డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
9949700037

# బడిగంట... మేల్కొలుపు!



జూన్ 15 నుండి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల లు తిరిగి ప్రారంభం కానున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభాన్ని కేవలం తరగతులు మొదలయ్యే రోజుగా మాత్రమే చూడకూడదు. ఇది సమాజం తన భవిష్యత్తును మరోసారి పునర్నిర్మించుకునే సందర్భం. ఎందుకంటే ఏ దేశ భవిష్యత్తయినా, నేడు పాఠశాలల్లో కూర్చున్న పిల్లల చేతుల్లోనే రూపుదిద్దుకుంటుంది. విద్య అనేది వ్యక్తిత్వాన్ని నిర్మించే శక్తి, సమాజాన్ని మార్చే ఆయుధం, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే పునాది. నేటి విద్యార్థుల ముందున్న ప్రపంచం గత తరాలతో పోలిస్తే చాలా భిన్నంగా ఉంది. సమాచార విస్ఫోటనం, కృత్రిమ మేధ, డిజిటల్ సాంకేతికత, సామాజిక మాధ్యమాల ప్రభావం వారి జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఒకవైపు అపారమైన అవకాశాలు కనిపిస్తుంటే, మరోవైపు ఏకాగ్రతను దెబ్బతీసే అనేక ఆకర్షణలు కూడా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు ఆలోచనా సామర్థ్యాన్ని, విశ్లేషణాత్మక దృష్టిని, విలువలను, బాధ్యతను కూడా పెంపొందించుకోవాలి.తల్లిదండ్రుల పాత్ర కూడా మరింత కీలకం. పిల్లల విద్య అంటే కేవలం ఫీజులు చెల్లించడం, పుస్తకాలు కొనివ్వడం మాత్రమే కాదు. వారి మానసిక ఎదుగుదలను అర్థం చేసుకోవడం, వారి బలహీనతలను గుర్తించడం, వారి ఆసక్తులను ప్రోత్సహించడం కూడా అంతే అవసరం. ప్రతి పిల్లవాడూ ఒక ప్రత్యేక వ్యక్తిత్వం. అతని ప్రతిభను గుర్తించి వికసింప జేయడం తల్లిదండ్రుల బాధ్యత. ఇక ఉపాధ్యాయుల విషయానికి వస్తే, వారు కేవలం పాఠాలు చెప్పే




వ్యక్తులు కాదు, భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే శిల్పులు. నేటి తరానికి సమాచార కొరత లేదు, కానీ సమాచారాన్ని జ్ఞానంగా మార్చగల మార్గదర్శకత్వం అవసరం. ఆ బాధ్యత ఉపాధ్యాయుల భుజాలపై ఉంది. ప్రతి విద్యార్థిలోని సామర్థ్యాన్ని గుర్తించడం, వెనుకబడిన వారిని ప్రోత్సహించడం, ప్రశ్నించే స్వభావాన్ని పెంపొందించడం, మానవీయ విలువలను బోధించడం నేటి విద్యా వ్యవస్థకు అత్యవసరం. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి, మౌలిక వసతులు, ఉపాధ్యాయుల ఖాళీలు, డిజిటల్ వనరులు, పాఠ్యాంశాల నాణ్యత వంటి అంశాలపై నిరంతర దృష్టి అవసరం. విద్యలో సమానత్వం లేకపోతే సామాజిక న్యాయం అసంపూర్ణంగానే మిగిలిపోతుంది. ఈ దిశగా ప్రభుత్వం అడుగులు పడాలి.

విద్యార్థి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం - ఈ నాలుగు వర్గాలు తమ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించినప్పుడే విద్య అసలైన లక్ష్యాన్ని సాధిస్తుంది. విద్యను బలోపేతం చేయడం అంటే దేశ భవిష్యత్తును బలోపేతం చేయడమే. ఏమంటారు?

**- యండి. ఉస్మాన్ ఖాన్**
9912580645

# చేగువేరా యువతకు ఆదర్శం



విప్లవం అంటే టీ పార్టీ కాదు,సాహిత్య సదస్సు కాదు,పెయింటింగ్ వేయడం కాదు.అది హింసతో కూడిన తిరుగుబాటు అన్న మాటలు చెగువేరావి. ఎర్నెస్టో 'చే' గువేరా పేరు వింటేనే ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యువతలో విప్లవ స్ఫూర్తి రగులు కుంటుంది. ఆయన డాక్టర్, సైనికుడు, రాజనీతిజ్ఞుడు, రచయిత. కానీ చరిత్రలో ఆయన 'అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన గుర్తు'.

ఎర్నెస్టో గువేరా 1928 జూన్ 14న అర్జెంటీనాలోని రొసారియో నగరంలో జన్మించాడు. ఆయన కుటుంబం మధ్యతరగతికి చెందినది. చిన్నతనం నుంచే ఆయనకు ఉబ్బసం వ్యాధి ఉండేది. కానీ ఆ వ్యాధి ఆయన సాహసాన్ని ఆపలేదు. తల్లి సెలియా నుంచి ఆయన విస్తృత పఠన అలవాటు,తండ్రి నుంచి సామాజిక న్యాయం పట్ల చైతన్యం అలవడ్డాయి. సార్త్రే, కాఫ్కా, మార్క్స్ రచనలు చదివి చిన్న వయసులోనే ఆయన ఆలోచనలు పదును తేలాయి. 1953లో బ్యూనస్ ఎయిర్స్ విశ్వవిద్యాలయం నుంచి వైద్యశాస్త్రంలో డిగ్రీ పొందాడు. డాక్టర్ అయిన తర్వాత డబ్బు కోసం కాకుండా, ప్రజల బాధలు చూడాలనే తపనతో దక్షిణ అమెరికా అంతా మోటార్ సైకిల్ మీద ప్రయాణం చేశాడు. ఆ ప్రయాణంలో ఆయన చూసిన పేదరికం, అమెరికా కంపెనీల దోపిడీ, సైనిక నియంతల క్రూరత్వం ఆయనను విప్లవకారుడిగా మార్చాయి. 'మోటార్ సైకిల్ డైరీస్' పేరుతో ఆయన రాసిన డైరీ ఈరోజు యువతకు స్ఫూర్తి.

1954లో గ్వాటెమాలో అమెరికా మద్దతుగల సైనిక తిరుగుబాటును చూసి గువేరా తీవ్రంగా కలత చెందాడు. ఆ తర్వాత మెక్సికోలో ఫిడెల్ క్యాస్ట్రోను కలిశాడు. క్యూబాలోని బాటిస్టా నియంతను పడగొట్టడానికి ఫిడెల్ ప్లాన్ చేస్తున్నాడు. గువేరా వైద్యుడిగా ఆ గ్రూపులో చేరాడు. 1956 డిసెంబర్ 2న 'గ్రాన్మా' అనే చిన్న పడవలో 82 మందితో క్యూబాకు బయలుదేరాడు. యుద్ధంలో గాయపడినప్పుడు సహచరులు ఆయన్ని 'చే' అని పిలిచారు. స్పానిష్ భాషలో 'చే' అంటే 'స్నేహితుడా' అని అర్థం. ఆ పేరే చరిత్రలో నిలిచిపోయింది. గువేరా కేవలం డాక్టర్‌గానే కాదు, గెరిల్లా యుద్ధ వ్యూహకర్తగా, సైనిక శిక్షకుడిగా మారాడు. ఆయన 'గెరిల్లా యుద్ధం' అనే పుస్తకం రాశాడు. చిన్న గ్రూపు, కొండల్లో దాక్కుని, ప్రజల మద్దతుతో పెద్ద సైన్యాన్ని ఎలా ఓడించాలో ఆ పుస్తకంలో వివరించాడు. 1959 జనవరి 1న బాటిస్టా పారిపోయాడు. క్యూబా విప్లవం విజయం సాధించింది.

విప్లవం తర్వాత గువేరా క్యూబా పారిశ్రామిక మంత్రి అయ్యాడు. కానీ మంత్రి పదవి, అధికారం ఆయనకు నచ్చలేదు. 'ఒక విప్లవం విజయం సాధించిన చోట కూర్చోను. అణచివేత ఉన్న చోటికే వెళ్తాను' అన్నాడు. 1965లో క్యూబా పౌరసత్వానికి రాజీనామా చేసి కాంగోకు వెళ్లాడు. అక్కడి ప్రజల విముక్తి పోరాటానికి సహాయం చేశాడు. తర్వాత బొలీవియాలో గెరిల్లా ఉద్యమం ప్రారంభించాడు. ఆయన లక్ష్యం ఒకటే - లాటిన్ అమెరికా అంతటా విప్లవం. 'ఇద్దరు, ముగ్గురు, డజన్ల కొద్దీ వియత్నాంలు' రావాలని ఆయన కల. అమెరికా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్త తిరుగుబాటు జరగాలని ఆయన కోరుకున్నాడు.

చే గువేరా మార్క్సిస్ట్. కానీ ఆయన సోవియట్ తరహా కమ్యూనిజాన్ని గుడ్డిగా నమ్మలేదు. ఆయన 'కొత్త మనిషి' సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. విప్లవం తర్వాత మనిషి స్వార్థం వదిలి, సమాజం కోసం పనిచేయాలని ఆయన నమ్మాడు. 'నిజమైన విప్లవకారుడు గొప్ప ప్రేమతో నిండిన వ్యక్తి' అని ఆయన అన్నాడు. ఆయనకు భౌతిక సుఖాలు అక్కర్లేదు. మంత్రిగా ఉన్నప్పుడు సైకిల్ మీద ఆఫీసుకు వెళ్లేవాడు. యుద్ధంలో సైనికులతో పాటు ఆకలి,చలి భరించేవాడు. 'వ్యక్తి కంటే ఆశయం గొప్పది' అనేది ఆయన జీవిత సూత్రం.

1967 అక్టోబర్ 8న బొలీవియా సైన్యం చేతికి గువేరా చిక్కాడు. సిఐఎ సహాయంతో ఆయన్ని పట్టుకున్నారు. మరుసటి రోజు అక్టోబర్ 9న లాహిగ్యేరా అనే చిన్న గ్రామంలో ఆయన్ని కాల్చి చంపారు. చనిపోయే ముందు బొలీవియా సైనికుడితో 'నన్ను చంపు. నువ్వు ఒక మనిషిని మాత్రమే చంపుతావు. కానీ నా ఆశయాన్ని చంపలేవు' అన్నాడు. ఆయన చనిపోయిన తర్వాత ఆయన పేరు, బెరెట్ పెట్టుకున్న ఫోటో ప్రపంచవ్యాప్తంగా విప్లవానికి చిహ్నంగా మారింది. ఆల్బర్టో కొర్డా తీసిన 'గురిల్లెరో హీరోయికో' ఫోటో 20వ శతాబ్దపు అత్యంత ప్రసిద్ధ చిత్రాల్లో ఒకటి. ఆయన జయంతి రోజు మనం గుర్తుంచుకోవాల్సింది ఒకటే. చే గువేరా మనకు చెప్పింది ఏమిటంటే - అన్యాయం చూసి మౌనంగా ఉండొద్దు. పేదవాడి కన్నీరు చూసి గుండె కరగని మనిషి నిజమైన మనిషి కాదు. ఆయన హింసను సమర్థించాడు అని కొందరు విమర్శిస్తారు. కానీ ఆయన కోరుకున్నది సమానత్వం, మానవ విముక్తి.

ఈరోజు మనం డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఉపాధ్యాయులుగా ఏ వృత్తిలో ఉన్నా, గువేరా నుంచి నేర్చుకోవాల్సింది స్వార్థం వదిలి సమాజం కోసం పనిచేయడం. 'ప్రపంచాన్ని మార్చే కల కనండి, దాన్ని సాధించడానికి పోరాడండి' - ఇదే ఆయన మనకు ఇచ్చే సందేశం. చే గువేరా శరీరం చనిపోయింది. కానీ ఆయన ఆలోచనలు, ఆదర్శాలు ఈరోజు కూడా లక్షలాది మంది గుండెల్లో జీవిస్తున్నాయి. అందుకే ఆయన 'అమరుడు' అయ్యాడు.

**జూన్ 14 చేగువేరా జయంతి**

**- సుధాకర్.ఏ.వి**
9000674747



# సాగు పండుగకు కూటమి భరోసా

**భూసార రక్షణే లక్ష్యంగా ముందడుగు**

**31,058 క్వింటాళ్ల వరి విత్తనాల పంపిణీకి రంగం సిద్ధం**

**వ్యవసాయ మంత్రికి కింజారపు**



శ్రీకాకుళం, జూన్ 13 మనం న్యూస్: రాష్ట్రంలో నూతన కూటమి ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించి, లాభసాటిగా మార్చడమే ధ్యేయంగా అడుగులు పడుతున్నాయి. కేవలం సచివాలయాల సమీక్షలకే పరిమితం కాకుండా, రానున్న ఖరీఫ్ సీజన్ నాటికి క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ ,వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఒక పక్కా వ్యూహంతో ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగానే అన్నదాతల ముంగిటకే రాయితీ విత్తనాలను చేరవేసే మహా యజ్ఞానికి శ్రీకారం చుట్టారు. సాగు ఖర్చును గణనీయంగా తగ్గించి, ప్రతి పెట్టుబడిపై రైతుకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ ప్రత్యేక కార్యాచరణ ముఖ్య ఉద్దేశం.

**పారదర్శక పంపిణీ:**

**దళారీ వ్యవస్థకు ముకుతాడు..**

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఎక్కడా విత్తనాల కొరత లేదా బ్లాక్ మార్కెట్ దందాలు జరగకుండా ముందస్తుగానే గ్రామాల్లోని 'రైతు సేవా కేంద్రాల' ద్వారానే నేరుగా పంపిణీ ప్రక్రియను వేగవంతం చేశారు. దీనివల్ల రైతులు పట్టణాలకు పరుగులు తీయాల్సిన అవసరం గానీ, పంపిణీ కేంద్రాల చుట్టూ తెల్లవార్లూ క్యూ కట్టాల్సిన తిప్పలు గానీ తప్పనున్నాయి. జిల్లా వ్యాప్తంగా సాగు అవసరాలను శాస్త్రీయంగా గుర్తించి, యుద్ధప్రాతిపదికన విత్తనాలను అందుబాటులో ఉంచారు. శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగానే ఏకంగా 31,058 క్వింటాళ్ల మేలు రకపు వరి విత్తనాల నిల్వలను ముందస్తుగా సమకూర్చారు. సాగు పెట్టుబడి తగ్గించేందుకు సాధారణ రైతులకు కిలో వరి విత్తనంపై పది రూపాయల రాయితీని అందిస్తుండగా, ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన గిరిజన రైతులకు మరింత ఆర్థిక భరోసా కల్పిస్తూ ఏకంగా తొంభై శాతం రాయితీని ప్రభుత్వం భరిస్తోంది. విత్తనాలు, ఎరువుల కొరత, అక్రమ నిల్వలకు తావులేకుండా పారదర్శకంగా పంపిణీ జరిగేలా వ్యవసాయ శాఖ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

**మేలు రకపు వంగడాలు.. దిగుబడికి ధీమా**

రైతుల భూములకు, వాతావరణ పరిస్థితులకు అనువైన, మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న వరి రకాలను శాస్త్రవేత్తల సూచనల మేరకు ఎంపిక చేసి రైతు సేవా కేంద్రాలలో సిద్ధం చేశారు. తక్కువ నీటితో, రోగ నిరోధక శక్తి కలిగి ఉండే ఎంటీయు-1061, ఎంటీయు-1064, ఎంటీయు-1121, ఎంటీయు-7029, ఎంటీయు-1318, ఎంటీయు-1224, మరియు ఎంటీయు-1262 రకాలను రైతులకు పంపిణీ చేస్తున్నారు.మార్కెట్ రారాజు బీపీటీ. అందుకే నాణ్యమైన దిగుబడి, గిరాకీ ఉండే బీపీటీ-5204 రకాన్ని కూడా విస్తృతంగా అందుబాటులో ఉంచారు. రానున్న కాలంలో ఎల్-నినో వాతావరణ పరిస్థితుల వల్ల తలెత్తే వర్షాభావ సవాళ్లను ముందస్తుగానే అంచనా వేసి వ్యవసాయ శాఖ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ముఖ్యంగా యూరియా, ఇతర రసాయన ఎరువుల కృత్రిమ కొరత సృష్టించే ముఠాలపై నిఘా పెట్టారు. జూన్ నెల నుంచే వారం రోజుల ముందే రైతులకు పారదర్శకంగా కూపన్లు జారీ చేయడం ద్వారా ఎరువుల సరఫరాను క్రమబద్ధీకరిస్తున్నారు. దీనివల్ల అర్హులైన ప్రతి రైతుకూ సకాలంలో ఎరువులు అందుతాయి.భూసార రక్షణ: రసాయనాలకు స్వస్తి.. పచ్చిరొట్టే ప్రత్యామ్నాయం వ్యవసాయ రంగంలో ప్రస్తుతం ఎదురవుతున్న అతిపెద్ద సవాలు భూసారం క్షీణించడం. అధిక దిగుబడుల కోసమంటూ విచ్చలవిడిగా రసాయన ఎరువులను వాడటం వల్ల భూమాత క్రమంగా తన జీవాన్ని కోల్పోతోంది. ఇది పెట్టుబడి ఖర్చులను రెట్టింపు చేయడమే కాకుండా పంట నాణ్యతను దెబ్బతీస్తోంది. ఈ ట్రెండ్ను మార్చేందుకు కూటమి ప్రభుత్వం పచ్చిరొట్ట ఎరువుల సాగును ఒక ఉద్యమంలా ప్రోత్సహిస్తోంది. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, భూమికి నత్రజని, సేంద్రియ కర్బనాన్ని సహజసిద్ధంగా అందించే జీలుగ, జనుము విత్తనాలను ప్రభుత్వం పెద్దఎత్తున సరఫరా చేస్తోంది. ప్రకృతితో ముడిపడిన ఇటువంటి సాంప్రదాయ వ్యవసాయ పద్ధతుల వైపు అడుగులు వేయడం ద్వారా రసాయన ఎరువుల ఖర్చు ముప్పై శాతం వరకు తగ్గుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.అధిక దిగుబడుల కోసమంటూ విచ్చలవిడిగా రసాయన ఎరువులను వాడటం వల్ల మన కన్నతల్లి లాంటి భూమాత క్రమంగా జీవాన్ని కోల్పోతోంది. ఒకవైపు పెట్టుబడి ఖర్చులు భారంగా మారుతుంటే, మరోవైపు నేల తల్లి నిస్సారమవుతోంది. ఈ దుస్థితి మారాలి. భూసారాన్ని సహజసిద్ధంగా పెంచేందుకు జీలుగ, జనుము వంటి పచ్చిరొట్ట ఎరువుల సాగును మన కూటమి ప్రభుత్వం ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తోంది. ప్రకృతితో ముడిపడిన, పెట్టుబడి తక్కువగా ఉండే సాంప్రదాయ వ్యవసాయ పద్ధతుల వైపు మనం అడుగులు వేయాలి. రసాయన మహమ్మారి నుంచి నేలను కాపాడుకుంటూ, భావితరాలకు బలమైన భూమిని అందిద్దాం. ఖరీఫ్ సాగు పండుగలో మీ ప్రతి అడుగుకూ మన ప్రభుత్వం కొండంత అండగా ఉంటుంది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాఖపట్నం జూన్ 13 మనం న్యూస్: విశాఖపట్నం జిల్లాలోని కూర్మన్నపాలెం లో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలోవ్యక్తి మృతి చెందాడు. స్కూటర్ మీద వెళుతున్న వ్యక్తిని లారీ ఢీ కొట్టిన ఘటనలో క్షతగాత్రుడి పరిస్థితి విషమంగా మారింది. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పదికి చేరిన స్టీల్ ప్లాంట్ మృతుల సంఖ్య

- **చికిత్స పొందుతున్న మరో కార్మికుడు శనివారం మృతి**

విశాఖపట్నం జూన్ 13 మనం న్యూస్ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో చికిత్స పొందుతున్న మరో కార్మికుడు శనివారం మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య పదికి చేరింది.స్టీల్ ప్లాంట్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో కాంట్రాక్టర్ కార్మికుడు గోకివాడ సూరిబాబు సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం విధితమే . పరిస్థితి విషమించడంతో శనివారం మృతి చెందారు. అతనికి భార్య వరలక్ష్మి, పిల్లలు లోకేష్, పరిమళ ఉన్నారు.

## ఈ నెల 15 నుండి ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

- **నెల రోజులపాటు ఇంటింటికి బిఎల్ఓ లు**
- **కలెక్టర్. అభిషిక్త్ కిషోర్**

విశాఖపట్నం జూన్13 మనం న్యూస్ : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జూన్ 15 నుండి ప్రారంభ మవుతుందని ,ఈనెల 15 నుండి వచ్చే నెల 14 వరకు బి ఎల్ ఓ లు ఇంటింటికి వెళ్లి ఓటర్ల ఎన్యుమరేషన్ (గణన )చేస్తారని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్ వెల్లడించారు. ఈ ఏడాది మే నెల 25 వరకు ఓటర్లుగా నమోదైన ఓటర్లందరికి ఎన్యుమరేషన్ ఫారం ఇన్ డూప్లికేట్ బిఎల్వోలు ఇంటింటికి తిరిగి పంపిణీ చేస్తారన్నారు. బిఎల్ఓ ఓటర్లకు ఫారం ఎలా నింపాలో వివరించి ఆ నింపిన ఫారం ను తిరిగి వారి నుండి సేకరిస్తారన్నారు .ఇచ్చిన రెండు ఫారాల్లో ఒకటి బి ఎల్ ఓ తీసుకుని రెండోది ఓటర్ కు రశీదు గా తిరిగి ఇస్తారని తెలిపారు.బి ఎల్ ఓ ఇంటికి వచ్చినప్పుడు ఇంటికి తాళం వేసి (డోర్ లాక్) ఉంటే ఎన్యుమరేషన్ ఫారం ను ఇంటిలో ఉంచుతారు. మూడుసార్లు వరకు ఆ గృహాన్ని సందర్శించి వారి నుండి నింపిన ఫారం సేకరిస్తారని, ఎన్యుమరేషన్ ఫారం ను ఆన్లైన్లో డౌన్లోడ్ చేసుకుని నింపి తిరిగి అప్లోడ్ చేసి ఆ ఫారం ను బి ఎల్ ఓ కు అందజేయు టకు కూడా అవకాశం కలదని పేర్కొన్నారు.
బిఎల్వోలు సేకరించిన ఫారంలను ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ కోసం ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారికి అందజేస్తారన్నారు. ఓటర్లు నింపిన ఎన్యుమరేషన్ ఫారం లను బిఎల్వోలకు తప్పనిసరిగా అందజేయాలని,ఓటర్లు సంతకం తో తిరిగి బి ఎల్ వో నకు అందజేయకపోతే జూలై 21న ప్రచురించే డ్రాఫ్ట్ ఎలెక్టోరల్ రోల్ లో ఓటర్ గా నమోదు కారని తెలిపారు .జూలై 14న పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ (హేతుబద్ధీకరణ) జరుగుతుందని,జూలై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురిస్తారన్నారు 2002 ఓటరు జాబితా తో మ్యాప్ కానీ లేదా మ్యాప్ అయ్యి వివరాల్లో వ్యత్యాసం ఉన్న ఓటర్లకు ఈఆర్వో లునోటీసు లు జారీ చేసి వారి నుండి సంబంధిత సమాచారం తో తదుపరి నిర్ణయం తీసుకొంటారు.జూలై 21 నుండి ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ చేసుకోవచ్చని ఎవరైనా ఓటరు జులై 14 లోపు పూర్తి చేసి సంతకం చేసిన ఎన్యూమరేషన్ ఫోరం సమర్పించ లేక పోయిన వారు తిరిగి ఫోరం 6 ద్వారా పేరు నమోదుకు జులై 21 నుండి ఆగస్టు 20 దాకా సమయం వున్నదని. జూలై 21 నుండి సెప్టెంబర్ 18 వరకు క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ పరిష్కరిస్తారని , సెప్టెంబర్ 22 న తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తారన్నారు. ఇప్పటికే బి ఎల్ ఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి బిఎల్ఎ లను నియమించమని సూచించామని ,సర్ కార్యక్రమానికి సహకరించాలని కోరామని చెప్పారు . ఈఆర్వో లతో,ఏఈఆర్వోలతో సమావేశం నిర్వహించి సమర్థవంతంగా సర్ కార్యక్రమాన్ని పూర్తిచేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. బిఎల్వోలు ఇంటికి వచ్చిన సమయంలో పూర్తి వివరాలతో నింపిన న్యూమరేషన్ ఫారాలను అందజేసి తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉండే విధంగా చూచుకోవాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కు కాల్ చేయవచ్చని , ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో లేదా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని కలెక్టర్ కోరారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలకు ఓటరు జాబితా స్వచ్ఛత సమగ్రత కోసం ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్( సర్ )ప్రక్రియ చేపట్టిందన్నారు 2004 వరకు సర్ ఒక సాధారణ ప్రక్రియ గా నిర్వహించబడేదని ,వేగవంతమైన పట్టణీకరణ విద్యా ఉపాధి కోసం తరచుగా వలసలు ,డూప్లికేషన్ ఆఫ్ ఓటర్లు ,ఓటర్ల జాబితా నాణ్యత పై రాజకీయ పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తుండడంతో సర్ కార్యక్రమం నిర్వహిస్తున్నదన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని,అనర్హులు జాబితాలో ఉండకూడదని ఎన్నికల సంఘం సర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు.

## మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌పై మహిళల మండిపాటు

**హోం మంత్రి అనిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన గుడివాడ అమర్నాథ్ పై మహిళలు సీరియస్**

**మాజీ గుడ్డు మంత్రి జాగ్రత్త, లేకపోతే గుడ్డు పగిలితాదంటూ గుడ్లు పగలగొట్టిన మహిళలు**





పాయకరావుపేట జూన్ 13 మనం న్యూస్: రాష్ట్ర హోంమంత్రి అనిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన గుడ్డు మంత్రి గుడివాడ అమర్నాథ్ పై మహిళలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హోంమంత్రి అనిత నివాసం వద్ద మహిళలు గుడ్లు పగలగొట్టి నిరసన వ్యక్తం చేసి అనంతరం పాత్రికేయలతో మాట్లాడారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూమాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ హోం మంత్రి అనిత పై అనుచిత వ్యాఖ్యలు చేశారు.. ఆ వ్యాఖ్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం.రాష్ట్ర హోం శాఖ మంత్రిగా అనిత ఎంతో కష్టపడి పని చేస్తున్నారు. గతంలో ఏ హోం మంత్రి పని చేయని విధంగా, హోం మంత్రి అనిత పనిచేస్తున్నారు. బుల్లెట్ ప్రూఫ్ వాహనం అమర్నాథ్ సొంత డబ్బులతో కొన్నట్టుగా బిల్డప్ ఇస్తున్నారు. ఆ బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని తెలుగుదేశం ప్రభుత్వంలో, సీఎం చంద్రబాబు ఉన్న సమయంలోనే కొన్నారు. ఎవరు మంత్రిగా ఉంటే వారు బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని వాడుతారు. గుడివాడ గుడ్డు మంత్రి పదే పదే హోం మంత్రి అనిత పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. నోరు అదుపులో పెట్టుకోకపోతే, మేమంటే ఏంటో చూపిస్తాను. హోం మంత్రి అనిత పాయకరావుపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారు. నియోజకవర్గంలో స్టీల్ ప్లాంట్, టాయ్ ఫ్యాక్టరీ లాంటి ఎన్నో పరిశ్రమలు తీసుకొస్తున్నారు. వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. రెండు సంవత్సరాల కాలంలో పాయకరావుపేట నియోజకవర్గంలో 1,150 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశారు. మహిళలను గౌరవించడం నేర్చుకోండి.ఎన్డీఏ ప్రభుత్వం అనునిత్యం ప్రజల కోసం పనిచేస్తుంది. విధ్వంస పాలన పై మా అనితమ్మ పోరాటం చేశారు. వీర వనిత మా అనిత అన్నారు.అనకాపల్లి జిల్లా టిడిపి మహిళా నాయకురాలు రమాకుమారి మాట్లాడుతూ మంత్రి అనిత పై చేసిన అనుచిత వ్యాఖ్యలను మేము ఖండిస్తున్నాము. మీ ఇంట్లో మీ అమ్మ, మీ భార్య కూడా మేకప్ వేసుకుంటారు కదా. మహిళలంటే వైసిపి నాయకులకు ఎప్పుడు చిన్న చూపే.టిడిపి మహిళలను గౌరవిస్తుంది. ఇంకోసారి మా అనితమ్మ కోసం అసభ్యకరంగా మాట్లాడితే గుడ్డు పగిలిపోయిదాదన్నారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, మాట్లాడుతూ. మంత్రి అనిత పై వ్యక్తిగత ఆరోపణలు ఖండిస్తున్నామని భవిష్యత్తులో ఇలా మాట్లాడితే తిరుగుబాటు తప్పదు.మహిళలను గౌరవించకపోవడం వలన 151 సీట్లు నుండి 11 సీట్లకు వచ్చారు. పాయకరావుపేట నియోజకవర్గాన్ని హోం మంత్రి అనిత రాష్ట్రస్థాయిలో గుర్తుకు తీసుకొచ్చారు.గింజల లక్ష్మణరావు టిడిపి నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు రెండు సంవత్సరాలు కాలంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో జరిగాయి. ఎంతో కష్టపడుతున్న అనితమ్మ కోసం మాట్లాడడం చాలా దుర్మార్గం. దళిత మహిళలు అంటే మీకు లోకువ.మీ ఇంట్లో కూడా అక్క అమ్మ మహిళలు ఉన్నారు కదా. వైసీపీ నాయకులు ప్రవర్తన మార్చుకోండనన్నారు. పాయకరావుపేట నియోజకవర్గ మహిళా నేతలు మునీష, నాగలక్ష్మి మాట్లాడుతూవిజన్ ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు.ముందు చూపుతోనే ఎక్కువ మంది పిల్లలను కనమని చెబుతున్నారు. చంద్రబాబు మాటలను కూడా వ్యంగ్యంగా వక్రీకరిస్తున్నారు. గుడ్డు మంత్రి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు. లోకేష్ కాలు గోరు కూడా సరిపోవు అమర్నాథ్.మీరు మంత్రిగా పనిచేసినప్పుడు కోడిగుడ్డు కంపెనీ, పానీపూరి కంపెనీలు తీసుకొచ్చారు.మహిళలు మేకప్ వేసుకుంటే తప్పా. మా హోమ్ మంత్రి అనిత టీచర్ గా పని చేశారు. నేడు మహిళా లోకం మా హోం మంత్రి ని ఆదర్శంగా తీసుకుంటున్నారు. గుడివాడ అమర్నాథ్ అంటే ఎవరికీ తెలియదు.. గుడ్డు మంత్రి అంటేనే తెలుస్తుంది. మీ అమ్మ వేసుకున్న మేకప్ నుండి మీ ఇంటికి పుట్టి పెట్టుకున్నారా. తల్లిని చెల్లిని కూడా జగన్ గౌరవించలేదు. ఆయన బాటలోనే మీరు కూడా వెళుతున్నారు. మహిళలను గౌరవించడం నేర్చుకోండన్నారు. పిఏసిఎస్ చైర్మన్ గుర్రం రామకృష్ణ మాట్లాడుతూ గుడివాడ అమర్నాథ్ అధికారులు ఉన్నప్పుడు కోడుగుడ్డు వ్యాపారం, ఇప్పుడు పుట్టి వ్యాపారం చేస్తున్నారు.ఇప్పుడు వ్యాపారం ఎలాగుంది అన్న. ఎవ్వరు అధికారంలో ఉంటే వారు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు వాడుతారు. లేడీస్ సింగం మా అనితమ్మ.మా అనితమ్మ పాలనను చూసి ఓర్వలేక పోతున్నారన్నారు.

## ఉత్సాహంగా రాష్ట్రస్థాయి హాకీ పోటీలు



ధర్మవరం అర్బన్, జూన్ 14, మనంన్యూస్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న 16వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్ రెండో రోజు పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జట్లు హోరాహోరీగా తలపడగా క్రీడాభిమానులను అలరించాయి.హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో, ధర్మాంబ అథ్లెటిక్స్ అసోసియేషన్ 75వ వార్షికోత్సవ (వజ్రోత్సవ) వేడుకల సందర్భంగా ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రెండో రోజు మొత్తం 18 జట్లు పోటీపడగా, అందులో ఎనిమిది జట్లు క్వార్టర్ ఫైనల్స్కు అర్హత సాధించినట్లు వెల్లడించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎర్రజోడు లోకేష్, చౌడేశ్వరి ప్రసాద్, బంధనాతం కిరణ్, మాలగుండ్ల మల్లికార్జున హాజరయ్యారు. వారు క్రీడాకారులతో పరిచయ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు బి. సూర్యప్రకాశ్, ధర్మాంబ అథ్లెటిక్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు పళ్లెం వేణుగోపాల్, ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికుమార్, హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు చాణిక్యరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు గౌరీ ప్రసాద్, ఉడుముల రామచంద్ర, ఖజాంచి అంజన్న, జెన్నె చంద్రశేఖర్, మారుతి, అముద్దీన్, కోచ్ హసేన్, అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. పోటీల తదుపరి దశల్లో మరింత ఉత్కంఠభరితమైన మ్యాచ్లు జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు.

## శ్రీ వెంకటరమణ స్వామి ఆలయంలో పుష్పయాగ మహోత్సవం



హిందూపురం (మనం న్యూస్) జూన్ 13: హిందూపురం పట్టణం శ్రీనివాస్ నగర్ లో వెలసిన శ్రీ వెంకటరమణ స్వామి దేవాలయంలో అధిక జేష్ఠ మాసం బహుళ శని త్రయోదశి పురస్కరించుకొని శనివారం పుష్పయాగ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేద మంత్రాలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటరమణ స్వామి మూల విరాట్ విగ్రహాలకు అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి వివిధ రకాల పూలంకరణ గావించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం అశేష భక్తజన సందోహం నడుమ శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటరమణ స్వామి వారికి గోవిందా గోవింద నామస్మరణంతో పుష్పయాగ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి వారి భక్తి సంకీర్తనలతో ఆలయం మారు మ్రోగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తాదులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పి ఆర్ ఆర్ సుబ్రహ్మణ్యం. సెక్రటరీ ఆంజనేయులు. ట్రెజరర్ ప్రసాద్.కార్యవర్గ సభ్యులు జి ప్రకాష్.రామకృష్ణప్ప. ప్రసాద్ రెడ్డి. లాయర్ రాజా. రిటైర్డ్ ఎమ్మార్వో రత్నమయ్య. టీచర్ రామకృష్ణ.నామ్ రవి.డిఆర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చదువులో రాణించిన రైతు కూలీ బిడ్డ

**ప్రభుత్వ పాఠశాల టాపర్ గా నిలిచి**

**త్రిబుల్ ఐటీలో సీటు దక్కించుకున్న అక్షరారెడ్డి**

పరిగి (మనం న్యూస్) జూన్ 13: పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం వన్నంపల్లి గ్రామానికి చెందిన గుడ్డంపల్లి రమేష్ రెడ్డి రైతు కూలీగా జీవనం సాగిస్తూ ధనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన జి. అక్షరా రెడ్డి ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పాఠశాల టాపర్గా నిలిచింది. అదే విధంగా త్రిబుల్ ఐటీ ఇడుపులపాయలో సీటు దక్కడం విశేషం. అమ్మానాన్న పెద్దగా చదువుకోకపోయినా చదువులో రాణించి అక్షరారెడ్డి ఆ ఇంటికి అక్షర జ్యోతి అయింది.రాణించిన రైతు కూలీ బిడ్డ పాఠశాల టాపర్ గా నిలిచిన అక్షరారెడ్డి త్రిబుల్ ఐటీలో సీటు కైవసం చేసుకొంది.పరిగి మండలం వన్నంపల్లి గ్రామానికి చెందిన గుడ్డంపల్లి రమేష్ రెడ్డి రైతు కూలీగా జీవనం సాగిస్తూ ధనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జి. అక్షరా రెడ్డి ఇటీవల వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో పాఠశాల టాపర్గా నిలిచింది. అదేవిధంగా త్రిబుల్ ఐటీ ఇడుపులపాయలో సీటు దక్కడం విశేషం. చదువులోనే కాకుండా క్రీడారంగం వాలీబాల్ లో రాష్ట్రస్థాయి జట్టులో పాల్గొనడం జరిగింది. అమ్మానాన్న పెద్దగా చదువుకోకపోయినా చదువులో రాణించి అక్షరారెడ్డి ఆ ఇంటికి అక్షర జ్యోతి అయింది. ఈ కుటుంబానికి చెందిన అమ్మాయి చిన్నాన్న బాలు గతంలో ధనాపురం పాఠశాల టాపర్ రావడం విశేషం. ఈ సందర్భంగా అవ్వ,తాత నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు బంధుమిత్రులు అభినందించారు.



## మంత్రాలయంలో పోటెత్తిన భక్త జనం



మంత్రాలయం, జూన్ ,13మనం న్యూస్) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం భక్తులు శనివారం పోటెత్తారు. భక్తులు వివిధ రాష్ట్రాల నుంచి మంత్రాలయం కు వివిధ వాహనాల్లో చేరుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు మంత్రాలయం చేరడంతో పుర వీదులు, మఠం ప్రాకారం, కారిడార్ లలో భక్తులతో కిక్కిరిసి పోయింది.భక్తులు ముందుగా గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానికి భక్తులు క్యూలైన్ లలో బారులు తీరారు. మాధవరం, ఎమ్మిగనూరు, నాగలదిన్నె రోడ్లలో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. రద్దీ పెరగడంతో భక్తులు, ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.రోడ్లపై వాహనాలు నిలిచిపోవడంతో తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడింది.

## మాజీ ఎంపీటీసీ మృతి పార్టీకి తీరని లోటు


**రామాంజనేయులు కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ..**



తుగ్గలి జూన్ 13(మనం న్యూస్): మండలంలోని గుత్తి ఎర్రగుడి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి పార్టీ మాజీ ఎంపిటిసి రామాంజనేయులు గుండెపోటుతో మరణించారు.శనివారం ఈ విషయం తెలుసుకున్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గుత్తి ఎర్రగుడి గ్రామంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. రామాంజనేయులు పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యే తో పాటు మండల వైసిపి నాయకులు పూలు మాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీటీసీ మృతి పార్టీకి తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు.వైఎస్ఆర్సిపి పార్టీ కుటుంబముకు ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి శ్రీనివాసరెడ్డి,రాతన మోహన్ రెడ్డి,రామచంద్ర రెడ్డి,వైసిపి జిల్లా మాజీ సేవాదళ్ అధ్యక్షుడు తుగ్గలి మోహన్ రెడ్డి,వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు జిట్టా నాగేష్ యాదవ్,వైసిపి నియోజకవర్గం ఐ టి వింగ్ అధ్యక్షులు తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి,నారాయణ నాయక్, గుంత రఘు, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్ - మార్కాపురం ప్యాసింజర్ రైలును ఆపాలి

- **విశాఖపట్నం దక్షిణ తీర రైల్వే జనరల్ మేనేజర్‌కు వినతి పత్రం అందించిన తుగ్గలి నవీన్ రెడ్డి**



తుగ్గలి జూన్ 13(మనం న్యూస్ ): మార్కాపురం ప్యాసింజర్ (57407)రైలును తుగ్గలి రైల్వే స్టేషన్లో నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ నేత తుగ్గలి నవీన్ రెడ్డి విశాఖపట్నం దక్షిణ తీర రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథూర్ కు విజ్ఞప్తి చేశారు. శనివారం గుంతకల్లు రైల్వే స్టేషన్ లో విశాఖపట్నం రైల్వే జీఎం ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ తుగ్గలి మండలం పరిధిలోని ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జొన్నగిరి గోల్ మైన్స్ ప్రాజెక్టు, అశోకుని శిలాశాసనాలు, ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని రైల్వే జీఎం కు వివరించారు.మార్కాపురం వైపు వెళ్లే ప్రయాణికులకు సౌకర్యం కల్పించేందుకు ప్యాసింజర్ రైలుకు తుగ్గలిలో స్టాప్ ఇవ్వాలని బిజెపి నేత తుగ్గలి నవీన్ రెడ్డి కోరారు.రైల్వే జీఎం సానుకూలంగా స్పందించి, ఈ విషయంపై చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# శ్రామికుల శ్రమకు మంత్రి నిమ్మల ఘన గౌరవం

- రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల

**పాలకొల్లు, జూన్ 13,మనం ప్రతినిధి :** రామానాయుడు పేదల సేవే లక్ష్యంగా పాలకొల్లు నియోజకవర్గంలో ఉపాధి హామీ శ్రామికుల శ్రమను గుర్తించి వారికి ప్రత్యేకంగా గౌరవం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పాలకొల్లు మండలం చింతపర్రు గ్రామంలో శనివారం గత 50 రోజులకు పైగా మండుటెండలో కష్టపడి పనిచేసిన శ్రామికులకు ముగింపుగా ఆప్యాయత భోజనాలను ఏర్పాటు చేశారు. ఆయన సామాన్య కార్యకర్తగా స్వయంగా భోజన టేబుల్స్ ను వేయడంతోపాటు భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా శ్రామికులతో కలసి సమయం గడిపిన మంత్రి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. లక్కీ డ్రా ద్వారా మహిళా శ్రామికులకు చీరలు పంపిణీ చేసి ఆనందాన్ని పంచారు. మంత్రి పిలుపుతో దాతల సహకారంతో గత 50 రోజులకు పైగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ శ్రామికులకు చల్లటి మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెడుతోందని మంత్రి తెలిపారు. రెండు సంవత్సరాల పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. విష రాజకీయాలు చేస్తున్న ప్రతిపక్షాల ఫేక్ ప్రచారాన్ని ప్రజలు నమ్మడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేస్తూ మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను పెంచి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు రూ.3 వేల నుంచి రూ.6 వేల, రూ.10 వేల, రూ.15 వేల వరకు అందిస్తున్నామని వివరించారు. మహిళలకు సంవత్సరానికి మూడు వంటగ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. మంచి పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎంఈఓ వీరాస్వామి, నాయకులు పాముల రజిని కుమార్, పెనుమత్స శ్రీనివాసరాజు, వీరమల్లు శ్రీనివాసరావు అందేశ్వరరావు, కుప్పల సత్యనారాయణ,ఎల్లపు లోకేష్, గూడవల్లి సంజీవుడు వేల్పూరి సతీష్, మెరిపే కిషోర్, మోతుకూరి ప్రసన్నకుమార్, అందే కోటి వీరభద్రరావు, వేండ్ర బుద్దేశ్వరరావ్ పాల్గొన్నారు



# రొయ్యల దాణా ధరలు పెంపు విరమించాలి

- లేదంటే 16న రాష్ట్రవ్యాప్త రొయ్య రైతుల నిరసనలు
- రాష్ట్ర అధ్యక్షుడు గాంధీ భగవాన్ రాజు హెచ్చరిక



**పాలకొల్లు, జూన్ 13 (మనం ప్రతినిధి):** రాత్రికి రాత్రే ప్రభుత్వ అనుమతి లేకుండా దొడ్డిదారిన అక్రమంగా పెంచిన రొయ్యల దాణా ధరలు పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలి లేదంటే ఈ నెల 16వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి రాష్ట్రవ్యాప్తంగా రొయ్యల సాగు రైతులంతా రోడ్లపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు చేపడతామని ఏపీ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు హెచ్చరించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో జరిగిన ఏపీ రాష్ట్ర ఆక్వా రైతు సంఘం కార్యవర్గ సమావేశంలో గాంధీ భగవాన్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అప్సడా కు సంబంధించి కమిషనర్, డైరెక్టర్ లకు తెలియకుండా అర్ధరాత్రి టైగర్ కంపెనీ కిలోకూ రు. 12/-, వనామి రూ.10 పెంచడం దుర్మార్గం చర్య అని అన్నారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వం సంబంధించి అప్సడ, రైతు సంఘం, లను పట్టించుకోకుండా ఏకపక్షంగా దాణా ధరలు పెంచడం పై లీగల్ గా కూడా వెళ్తామని గాంధీ రాజు హెచ్చరించారు. మేత ధరలు పెంపునకు నిరసనగా మంగళవారం నాడు ప్రతి ఆక్వా రైతు రోడ్డుపైకి వచ్చి ఎక్కడికి అక్కడ నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని రైతుల బాధలు ప్రభుత్వానికి తెలిసేలా నిరసనలు చేయాలని పిలుపునిచ్చారు. సంఘ రాష్ట్ర కార్యదర్శి టి నాగభూషణం మాట్లాడుతూ సిండికేట్ దారులు ప్రభుత్వాన్ని మోసగించి ధరలు పెంచిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ సహకారంతో ఎక్కడికక్కడ కోల్ స్టోరేజ్ లు సంఘం తరపున నిర్మించుకుని గిట్టుబాటు ధరలు వచ్చిన తర్వాత సరుకులు విక్రయించుకునే విధంగా ప్రణాళికలు చేసుకోవాల్సిందని తెలిపారు. అలాగే డొమెస్టిక్ సేల్స్ ఎక్కడికి అక్కడ పెంచుకోవాలన్నారు. సమావేశంలో మేడిది జాన్ డేవిడ్ రాజు, పి సత్యనారాయణ రాజు, అంగర విజయప్రసాద్, కృష్ణ శ్రీ తదితర రాష్ట్ర సంఘంజిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన ప్రదీప్ రెడ్డి



**మంత్రాలయం జూన్ 13,మనం న్యూస్:** మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో శుక్రవారం టిడిపి, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మధ్య జరిగిన ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణ లో బూదురు గ్రామానికి వైఎస్ఆర్సిపి శ్రేణుల ఈరన్న,గొల్ల ఆంజనప్ప,గొల్ల రాముడు గాయపడ్డారు. గాయపడిన వారు ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు వై. ప్రదీప్ రెడ్డి శనివారం ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించి ,కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని , కుటుంబం ఎప్పటికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు...

అనంతరం కుటుంబ సభ్యులకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15000 వేలు నగదు ను అందజేశారు.వారితో పాటుగా జిల్లా కార్యదర్శి విశ్వనాథ్ రెడ్డి ,అడ్వకేట్ లక్ష్మీనారాయణ రెడ్డి,బూదూరు మల్లికార్జున రెడ్డి , నర్సారెడ్డి ,నారాయణ రెడ్డి , బూదూరు గ్రామస్తులు ఉన్నారు.

# కుప్పంలో డాక్టర్లు ప్రీమియర్ లీగ్ డిపిఎల్

**కుప్పం జూన్13మనం న్యూస్:** కుప్పంపీఈఎస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ , కుప్పంలో డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ డి పి ఎల్ 14వ ఎడిషన్ కళాశాల ప్రాంగణంలో ఉత్సాహభరితంగా మరియు క్రీడాస్ఫూర్తితో ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పీఈఎంఎస్ఆర్ డీన్ మరియు ప్రిన్సిపాల్ డా. హెచ్ .ఆర్ .కృష్ణారావు అధికారికంగా ప్రారంభించారుఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) డా. టి. అనిల్ కుమార్, వివిధ విభాగాధిపతులుహెచ్ ఓ డి అధ్యాపకులు, వైద్యులు, పీజీ విద్యార్థులు, ఇంటర్న్లు మరియు సిబ్బందిపాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన డా. హెచ్. ఆర్. కృష్ణారావు, వైద్య వృత్తిలో ఉన్నవారికి శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం మరియు వృత్తి-వ్యక్తిగత జీవితాల మధ్య సమతుల్యతను కాపాడుకోవడంలో క్రీడలు మరియు వినోద కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ వంటి కార్యక్రమాలు వైద్యులు మరియు అధ్యాపకుల మధ్య జట్టుస్ఫూర్తి, క్రమశిక్షణ, ఐక్యత మరియు పరస్పర స్నేహభావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, అలాగే ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని ప్రోత్సహిస్తాయని ఆయన తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) డా. టి. అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమాన్నివిజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. అన్ని విభాగాలకు చెందినసభ్యులు చురుకుగా పాల్గొనాలని ఆయన ప్రోత్సహించారు. క్రీడాకార్యక్రమాలు వృత్తిపరమైన ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, వైద్య నిపుణుల మధ్య పరస్పర సంబంధాలను బలోపేతం చేయడంతో



పాటు జట్టుస్ఫూర్తిని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ డి పి ఎల్ 14వ ఎడిషన్ వైద్య నిపుణులలో క్రీడాస్ఫూర్తి, జట్టుగా పనిచేసేతత్వం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్లో వివిధ విభాగాల నుంచి ఉత్సాహపూర్వక పాల్గొనడం ఉంటుందని, తద్వారా ఐక్యత, ఉత్సాహం మరియు పరస్పర ప్రోత్సాహంతో కూడిన వాతావరణం నెలకొంటుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రారంభోత్సవ కార్యక్రమం ముఖ్య అతిథులకు ఆత్మీయ స్వాగతంతో ప్రారంభమై, అనంతరంలీగ్ అధికారికంగా ప్రారంభించారు. పాల్గొనే జట్లు అపార ఉత్సాహం మరియు ఆసక్తిని వ్యక్తంచేస్తూ, వైద్యులు మరియు అధ్యాపకుల మధ్య స్నేహబంధాలను మరింత బలోపేతంచేయడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే క్రీడా పోటీల శ్రేణికి శ్రీకారంచుట్టాయి. -పీఈఎంఎస్ఆర్ యాజమాన్యం, డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ డి పి ఎల్ 14వ ఎడిషన్ ఘనవిజయం సాధిస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమం వైద్య వృత్తి బాధ్యతలుమరియు వ్యక్తిగత ఆరోగ్యం మధ్య సమతుల్యతను కొనసాగించేందుకు వైద్య సమాజానికిస్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొంది. అన్ని జట్లకు విజయవంతమైన, ఉత్సాహభరితమైన మరియు క్రీడాస్ఫూర్తితో కూడిన టోర్నమెంట్ జరగాలని శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది.

# తంగడంచ గ్రామంలో భారీ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

- మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం
- ఎస్ఐ మల్లికార్జున

**జూపాడుబంగ్లా జూన్ 13 (మనం న్యూస్)** నంద్యాల జిల్లాను మాదకద్రవ్యాల నియంత్రణ జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్, ఐ.పీ.ఎస్ ఆదేశాల మేరకు ఆత్మకూరు డి ఎస్పి రామాంజనేయ, పర్యవేక్షణలో మాదక ద్రవ్యాల బెడదను సమాజం నుండి పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు నిరంతర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ రోజు ఉదయం జూపాడుబంగ్లా మండలం లోని తంగడంచ గ్రామంలో సబ్ ఇన్స్పెక్టర్ కె. మల్లికార్జున, తమ పోలీసు సిబ్బందితో కలిసి విస్తృతమైన కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ను విజయవంతంగా నిర్వహించారు.ఈ ఆపరేషన్లో భాగంగా గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాలను అక్రమంగా కలిగి ఉండటం, అమ్మడం, లేదా వినియోగించడం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలోని పలు అనుమానిత గృహాలు, వాణిజ్య సంస్థలలో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల అనంతరం, గ్రామంలోని యువతను లక్ష్యంగా చేసుకుని ఒక ప్రత్యేక సామాజిక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ కే మల్లికార్జున, మాట్లాడుతూ..మాదక ద్రవ్యాల దుర్వినియోగం వల్ల తీవ్రమైన శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, యువత తమ బంగారు భవిష్యత్తును



నాశనం చేసుకుని చట్టపరమైన ఇబ్బందుల్లో పడుతున్నారని. ఈ పోరాటంలో దీర్ఘకాలిక నిబద్ధతను పెంపొందించేందుకు గ్రామస్థులందరితో కలిసి సామూహిక మాదక ద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. హానికరమైన మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని, చట్టాన్ని అమలు చేసే పోలీస్ అధికారులకు ఎల్లప్పుడూ సహకరిస్తామని,ఆరోగ్యకరమైన, మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి కలిసికట్టుగా కృషి చేస్తామని గ్రామస్థులు గంభీరంగా తీర్మానించారు.ప్రస్తుతం తంగడంచ గ్రామం పూర్తిగా ప్రశాంతంగా ఉందని, నిరంతరం పోలీసుల నిశిత పర్యవేక్షణలో ఉంటుందని ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు నివేదించారు. మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది

# జిల్లాలో నీటి వనరుల ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నత స్థాయి సమీక్ష

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్
- శ్రీ సత్యసాయి జిల్లా నుంచి పాల్గొన్న కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి, జూన్ 13మనం న్యూస్** రాష్ట్రంలో సాగునీరు, తాగునీటి ప్రాజెక్టుల పురోగతి, జల వనరుల సమర్థవంతమైన నిర్వహణపై గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమక్షంలో శనివారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి వర్చువల్గా పాల్గొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పనులు, కాల్వల మరమ్మతులు, జలాశయాల నిర్వహణ, భూగర్భ జలాల సంరక్షణ, తాగునీటి సరఫరా వంటి అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. జిల్లాకు సంబంధించిన ప్రాజెక్టుల పురోగతి వివరాలను కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నిర్దేశిత ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకారం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు, కాల్వల మరమ్మతులు, అనుసంధాన పనులను గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు సాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువులు, కుంటలు, నీటి వనరులను జలకళతో నింపేలా గ్రామ స్థాయి నుంచి కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. భూగర్భ జలాల మట్టాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు వర్షపు నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.జలవనరుల శాఖ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు, భూగర్భ జలాల విభాగాలు సమన్వయంతో



పనిచేస్తూ తాగునీరు, సాగునీటి సరఫరా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, సీఏడీఏ కమిషనర్ ప్రశాంతి, ఈఎన్సీ, వివిధ ప్రాంతాల చీఫ్ ఇంజనీర్లు, భూగర్భ జలాల శాఖ డిప్యూటీ డైరెక్టర్, పంచాయతీ రాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# కడపలో డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం స్మార్ట్ కిచెన్ సందర్శన

- రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు డాక్టర్ శ్రీనివాస మూర్తి

**మడకశిర,జూన్ 13,మనంన్యూస్:** కడపలోని డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజనం పథం స్మార్ట్ కిచెన్ ను శనివారం రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు డాక్టర్ డి.శ్రీనివాస మూర్తి పరిశీలించారు. రేపటి ఆంధ్రప్రదేశ్కు ఆదర్శంగా నిలిచే స్మార్ట్ కిచెన్ వినూత్న ప్రయోగంను అయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్లోనే తొలిసారిగా పైలట్ ప్రాజెక్టుగా కడపలో ప్రారంభమైన 'దొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం స్మార్ట్ కిచెన్' ను అయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ ఐఏఎస్ వారి చొరవతో ప్రారంభమైన ఈ స్మార్ట్ కిచెన్, సాంకేతికతను వినియోగిస్తూ వందలాది పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన, వేడివేడిగా, పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం అందించే వినూత్న నమూనాగా



నిలుస్తోందని అయన తన ఆశ భావం వ్యక్తం చేసారు. సందర్శన సందర్భంగా అయన ఆహార తయారీ విధానం, నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత, ఆహార భద్రత, నిల్వ, రవాణా వ్యవస్థలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం పోషక విలువలు కలిగి ఉండటంతో పాటు అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో తయారవ్వాలని అధికారులకు అయన సూచించారు.

# ప్రభుత్వ మద్దతు ధరతో రాగి రైతులకు భారీ ఊరట

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 13** శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలం ఎర్రగుంట పంచాయతీ పరిధిలోని తిరుమల దేవరపల్లి గ్రామ రైతులకు శుభవార్త అందింది. బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో రాగుల కొనుగోలు చేపట్టడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్లో ఎన్నడూ లేని విధంగా క్వింటాలుకు రూ.4,886 ధర లభించడంతో రైతుల్లో ఉత్సాహం నెలకొంది. పెనుగొండ నియోజకవర్గం పరిగి మండలం ఎర్రగుంట పంచాయతీ పరిధిలోని తిరుమల దేవరపల్లి గ్రామంలో రైతులు పండించిన రాగులను ప్రభుత్వ మద్దతుతో కొనుగోలు చేయడం జరిగింది. బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవితమ్మ ప్రత్యేక చొరవతో సుమారు 600 బస్తాల రాగులను కొనుగోలు చేశారు. రాగు పంట సాగు చేసిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ఈ కొనుగోలు కార్యక్రమం చేపట్టినట్లు స్థానిక నాయకులు తెలిపారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న మార్కెట్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, గతంలో రాగు పంటకు సరైన ధర లభించక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, అయితే ఈసారి క్వింటాలుకు రూ.4,886 ధర లభించడం తమకు ఎంతో ఊరటనిచ్చిందన్నారు. ఎన్నడూ లేని విధంగా మంచి ధర రావడంతో తమ కష్టం ఫలించిందని ఆనందం వ్యక్తం చేశారు.



# అమర్‌నాథ్ యాత్రకు పటిష్ఠ భద్రత

## కేంద్ర హోంమంత్రి అమిత్ షా




**కోల్‌కతా, జూన్ 13 :** అమర్‌నాథ్ యాత్ర ప్రశాంతంగా సాగేలా చూసేందుకు, యాత్రా మార్గంలో, పర్యాటక ప్రాంతాల్లోనూ కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సీఏపీఎఫ్), జమ్మూకశ్మీర్ పోలీస్ శాఖతోపాటు అన్ని భద్రతా సంస్థలు సమన్వయంతో పనిచేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశించారు. జులై 3 నుంచి ప్రారంభమయ్యే యాత్ర ఏర్పాట్లపై శుక్రవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. సీసీ కెమెరాలు, నిఘా వ్యవస్థలను విస్తృతంగా ఉపయోగించాలని సూచించారు. యాత్రలో పాల్గొనే భక్తుల నమోదు, వసతి, వైద్య సేవల నిర్వహణ వంటి అంశాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని యాత్రికుల బృందాల కదలికలను నియంత్రించాలని, శిబిరాల వద్ద భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. యాత్ర మార్గాలతో పాటు ప్రధాన పర్యాటక కేంద్రాల్లోనూ కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ఆదేశించారు.

# సమిష్టి కృషితోనే సమ్మె విజయం

**పెద్దపల్లి,జూన్ 13 (మనం ప్రతినిధి):** మార్బుల్,టైల్స్ అండ్ గ్రానైట్ యూనియన్ చేపట్టిన బంద్ కార్యక్రమం 5వ రోజుకు చేరుకుంది.జూన్ 10న ప్రారంభమై జూన్ 20 వరకు కొనసాగనున్న ఈ బంద్ను యూనియన్ అధ్యక్షులు కల్లేపల్లి రవి నేతృత్వంలో అత్యంత ప్రశాంతంగా నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో శనివారం శాంతినగర్, బంధంపల్లి,గొల్లపల్లి, రాఘవాపూర్ ,గౌరెడ్డిపేట,ముత్తారం, హనుమంతునిపేట, చీకురాయి గ్రామాల్లో పర్యటించిన రవి,బంద్ కొనసాగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బంద్ను విజయవంతం చేస్తున్న మేస్త్రీలందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఇదే స్ఫూర్తితో రాబోయే మరో ఆరు రోజుల పాటు అందరూ సహకరించి బంద్ను విజయవంతం చేయాలని రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల్, మధు, రవీందర్ రావు,శంకర్, రమేష్, మనీష్,లోకేష్, రాజేష్లతో పాటు ఇతర యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైద్యం అందక భారత నావికుడు మృతి

**ఢిల్లీ, జూన్ 13 :** సకాలంలో వైద్యం అందకపోవడంతో ఒమన్ తీరంలో భారత నావికుడు మృతిచెందినట్లు ఫార్వర్డ్ సీమెన్స్ యూనియన్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. ఒమన్ తీరంలో ఉన్న 'ఎంటీ సెలెస్టియల్' నౌక సెకండ్ ఆఫీసర్ నిశాంత్ (35) ఇటీవల అనారోగ్యానికి గురైనట్లు తెలిపింది. ఉద్రిక్త పరిస్థితులు ఉండటంతో ఒమన్‌లోని పోర్ట్ దుక్మ్ వైపై కమ్యూనికేషన్లను నిలిపివేసిందని



పేర్కొంది. దీంతో అత్యవసర వైద్య సాయం కోసం విజ్ఞప్తి చేసినా అధికారులు స్పందించలేదని తెలిపింది. ఫలితంగా వైద్యం అందక గురువారం నిశాంత్ మరణించినట్లు వెల్లడించింది. మృతుడు తమిళనాడుకు చెందిన వారు.

మృతదేహాన్ని కూడా సరైన సంరక్షణ లేకుండా నౌకలోనే వదిలివేయడంతో.. కుళ్లిపోయే స్థితిలో ఉందని ఎఫ్ఎస్‌యూఐ ఆందోళన వ్యక్తం చేసింది. 'నావికులు నెలల తరబడి సముద్రంలో ప్రయాణం చేస్తూ.. ప్రపంచ వాణిజ్యాన్ని ముందుకు నడిపిస్తున్నారు. కానీ వారి గురించి ఎవరూ పట్టించుకోవట్లేదు. చివరికి వారి మృతదేహాలను భద్రపరచడంలో కూడా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇతర దేశాల సముద్ర జలాల్లో మరణించిన నావికుల మృతదేహాలను గౌరవంగా స్వదేశానికి తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తున్నాం' అని ఎఫ్ఎస్‌యూఐ ఆవేదన వ్యక్తం చేసింది. సాయం కోసం తాము చేసిన అభ్యర్థనలను నౌక యజమానులైన రొమానా షిప్ మేనేజ్‌మెంట్ కో లిమిటెడ్, వారి స్థానిక ఏజెంట్ పట్టించుకోవడం లేదని నౌక కెప్టెన్ ఆరోపించారు. అధికారులకు సమాచారం ఇచ్చినా.. పోర్ట్ కంట్రోల్‌ను పలుమార్లు సంప్రదించినా ఎటువంటి సాయం అందలేదన్నారు.

# విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత కంటి, దంత వైద్య శిబిరం



- 50 మంది లబ్ధిదారులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ

**గోరంట్ల, జూన్ 13మనం న్యూస్:** గోరంట్ల పట్టణంలో ఆరోమా కంటి ఆసుపత్రిలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి మరియు దంత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ బొగ్గు సురేష్, డెంటల్ సర్జన్ డాక్టర్ అఖిల పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కంటి, దంత పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు రోగులకు అవసరమైన వైద్య సూచనలు అందించడంతో పాటు వివిధ ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. ఆర్థికంగా వెనుకబడిన 50 మంది లబ్ధిదారులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ బైసాని శ్రీనివాస్ గుప్తా, ప్రఖండ అధ్యక్షులు అన్నపూర్ణ ఆదినారాయణ, జిల్లా సేవ ప్రముఖ్ కేశవరెడ్డి, బజరంగ్ దళ్ నాయకులు జైసింహ, మాతృశక్తి అరుణమ్మ, ముఖ్య అతిథిగా ఎంఆర్వో చలపతి, రిటైర్డ్ ఈతమానం విజయసింహ, ఓం శక్తి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో విశ్వ హిందూ పరిషత్ తరచూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. శిబిరం విజయవంతానికి సహకరించిన వైద్యులు, సేవకులు, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు

## సోమగట్ట విద్యార్థినులు ట్రిపుల్ ఐటీకి ఎంపిక



**చిలమత్తూరు, జూన్ 13, మనం న్యూస్:** మండలంలోని సోమగట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించినట్లు ఎమ్ఈఓ హనుమంతురెడ్డి, స్కూల్ హెచ్ఎమ్ శంకరరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టి. శిరీష అనే విద్యార్థిని ఒంగోలులోని ఆర్జీయూకేటీకి, బి. నవ్యశ్రీ అనే విద్యార్థిని ఇడుపులపాయలోని ఆర్కే వ్యాలీకి ఎంపికైనట్లు తెలిపారు. ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులను సోమగట్ట పాఠశాల ఉపాధ్యాయబృందం అభినందించింది.

# సబ్సిడీ వేరుశనగ పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవు

- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక



**అనంతపురం, జూన్ 13 మనం న్యూస్ :** రైతులకు అందించే సబ్సిడీ వేరుశనగ విత్తనాన్ని ఎవరైనా పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. రామగిరి మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రం వద్ద ఆమె విత్తన వేరుశనగ పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఆన్ లైన్ లో పేర్లు నమోదు చేసుకున్న రైతులకు ఆమె విత్తన నాణ్యతను పరిశీలించి, విత్తన వేరుశనగను, కందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ నియోజకవర్గానికి సుమారు 13వేల క్వింటాళ్ల విత్తన వేరుశనగను కేటాయించగా.. ప్రస్తుతం 5వేల క్వింటాళ్ల వరకు స్టాక్ వచ్చిందన్నారు. రైతులు ఇంకా ఆన్ లైన్ లో తమ పేర్లను నమోదు చేసుకుంటున్నారని.. రైతుల అవసరం మేరకు ఎంత విత్తనమైనా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఒక బస్తా విత్తనం మార్కెట్లో రూ.3036 ఉందని ఇందులో సబ్సిడీ రూ.1224 పోను రైతులు రూ.1836చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఇలా ఒక్కో రైతుకు మూడు బస్తాల విత్తనం ఇస్తున్నామని.. రైతులకు దాదాపుగా ప్రభుత్వం రూ.3672 సబ్సిడీ అందిస్తోందన్నారు. అయితే రైతులు విత్తనం తీసుకునేటప్పుడు నాణ్యత కచ్చితంగా చూసుకోవాలన్నారు. నాణ్యత ఎక్కడ బాగాలేకపోయినా వెంటనే వెనక్కు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న విత్తనాన్ని ఎవరైనా పక్కదారి పట్టిస్తే.. చర్యలు తప్పవని హెచ్చరించారు.

రైతులు వేరుశనగతో పాటు కచ్చితంగా నవధాన్యాలను సాగు చేయాలని సూచించారు. ప్రస్తుతం బియ్యం స్థానంలో చాలా మంది నవధాన్యాలు తింటున్నారని.. ఆరోగ్య పరంగా వీటి ప్రాధాన్యత పెరిగిందన్నారు. రైతులెవరూ వేరుశనగ, కందితో ఆగిపోవద్దని.. నవ ధాన్యాలను కూడా సాగు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# మహిళలు, బాలికల భద్రతే లక్ష్యం

- ఆపరేషన్ దండయాన్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ సతీష్ బాబు
- మహిళా సాధికారతకు సీఎం చంద్రబాబు పెద్దపీట
- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి




**ఓడి చెరువు, జూన్ 13, మనం న్యూస్ :** మహిళలు, బాలికల భద్రతపై అవగాహన కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ చేపట్టిన 'ఆపరేషన్ దండయాన్' కార్యక్రమంలో భాగంగా శనివారం ఓడి చెరువు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ బాబు, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సతీష్ బాబు మాట్లాడుతూ, మహిళలు మరియు బాలికలపై జరుగుతున్న నేరాలను అరికట్టడంతో పాటు నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణగా 'ఆపరేషన్ దండయాన్' కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రతి కేసులోనూ 60 రోజుల్లోగా చార్జిషీట్ దాఖలు చేయడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేసిందని తెలిపారు.మహిళలపై అత్యాచారాలు, పోక్సో (క్ఇఖి) మరియు వేధింపుల కేసుల్లో ప్రభుత్వం జీరో టాలరెన్స్ విధానం పాటిస్తోందని, ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. కేసుల విచారణను వేగవంతం చేసి తీవ్రమైన కేసులను ఫాస్ట్ ట్రాక్ కోర్టులకు బదిలీ చేయడం ద్వారా బాధితులకు త్వరిత న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.అదేవిధంగా నేరస్థుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి, జియో ట్యాగింగ్ , ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. బాధితులకు న్యాయ సహాయం అందించడంతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రత్యేక కౌన్సెలింగ్ సేవలు కూడా అందిస్తున్నట్లు తెలిపారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల భద్రత ప్రతి కుటుంబం, సమాజం మరియు ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలు, బాలికలపై జరిగే నేరాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. మహిళలకు విద్యా ,వైద్యం,ఆర్థికాభివృద్ధికి, మహిళా సాధికారతకు సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని తెలిపారు. మహిళల భద్రత కోసం కూటమి ప్రభుత్వంలో ఒక మహిళకే హోం శాఖ ముఖ్యమంత్రి చంద్రబాబు బాధ్యతలు అప్పగించాలని పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లోనూ ప్రభుత్వ పదవుల్లో నే కాకుండా మహిళలకు సముచిత గౌరవం కల్పించాలని ఉద్దేశంతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో పాటు సంక్షేమ పథకాలను మహిళల పేరుతోనే అమలు చేస్తున్న రాష్ట్రాల్లో ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఆస్తిలో మహిళలకు వాటా కల్పించింది కూడా టిడిపి ప్రభుత్వమేనని పేర్కొన్నారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో కూడా మహిళా బిల్లుకు కూటమి ప్రభుత్వం తగిన మద్దతు ఇస్తోందని తెలిపారు. ఇంట్లో మహిళ బాగుంటేనే ఆ ఇల్లు బాగుంటుందని అలాగే మహిళలు ఆర్థికాభివృద్ధి సాధిస్తేనే ఆ రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నల్లమాడ సీఐ శ్రీనివాస్, ఓడి చెరువు ఎస్ఐ మల్లిఖార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో మహిళలు, యువత, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బంగారు పథకం సాధించిన మడకశిర విద్యార్థిని

**మడకశిర,జూన్ 13,మనంన్యూస్:** తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నందు ఎంఎస్సీ సెమిస్ట్రీ విభాగంలో తన ఉత్తమ ప్రతిభ కనబర్చి మొదటి ర్యాంక్ తో పాటు బంగారు పథకం సాధించి ఎందరికో ఆదర్శ౦గా నిలిచింది.మడకశిర పట్టణంనకు చెందిన మాజీ ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్ పి.రిజ్వానుల్లా కుమార్తె ఆర్.సాదియా సదాఫ్ తిరుపతి ఎస్.వి.లో తన ప్రతిభను కనబర్చి 68వ కన్వకేషన్ లో మొదటి స్థానం సాధించి,బంగారు పథకం సంపాదించడం మడకశిరకు ఎంతో గర్వకారణం.2023,25 సంవత్సరం నకు సంబందించిన విద్య సంవత్సరంలో మొదటి ర్యాంక్ రావడంతో ఇదే నెల 10వ తేదీన తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ నజీర్ అహ్మద్ వారి చేతులమీదుగా బంగారు పథకం సాధించిన ఆర్.సాదియా సదాఫ్ ను మడకశిర ప్రాంతవాసులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.



# అత్యాశే మనిషికి శత్రువు!



- ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న ఆర్థిక మోసాలు
- వివేకం కోల్పోతే జీవితాంతం కష్టపడి కూడబెట్టిన సంపద క్షణాల్లో మాయమవుతుంది

**గార్లదిన్నె జూన్ 13 మనం న్యూస్:** ఒకప్పుడు దొంగలు అర్ధరాత్రి ఇళ్లలోకి చొరబడి సంపదను దోచుకెళ్లేవారు. నేడు మోసగాళ్లకు ఆ అవసరం లేదు. ఒక మొబైల్ ఫోన్, ఒక ఆకర్షణీయమైన ప్రకటన, కొన్ని మాయమాటలు చాలు. మనమే వారి వలలో పడుతూ, మన కష్టార్జిత సంపదను వారి చేతుల్లో పెడుతున్నాం. ఇదే నేటి ఆర్థిక మోసాల చేదు వాస్తవం. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా పెట్టుబడి మోసాలు, మైక్రో ఫైనాన్స్ కుంభకోణాలు, ఆన్లైన్ ట్రేడింగ్ మోసాలు, క్రిప్టో ఉచ్చులు, గోల్ స్కీములు, మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో జరుగుతున్న ఆర్థిక నేరాలు వేలాది కుటుంబాల జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. ఇటీవల వెలుగుచూసిన అనేక పెట్టుబడి స్కాంలు, మైక్రో ఫైనాన్స్ మోసాలు, నకిలీ పెట్టుబడి పథకాలు ప్రజల జీవితకాల పొదుపులను కబళించాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న ఈ మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయి. డబ్బు పోవడం మాత్రమే కాదు... దానితో పాటు మానసిక ప్రశాంతత, కుటుంబ ఆనందం, భవిష్యత్తుపై నమ్మకం కూడా కోల్పోతున్నారు. జీవితాంతం శ్రమించి కూడబెట్టిన సంపద కొన్ని రోజుల్లోనే ఆవిరైపోతోంది.ఈ పరిస్థితుల్లో ఒక ప్రశ్న సహజంగానే తలెత్తుతుంది. సమాజంలో మోసగాళ్లు పెరుగుతున్నారా? లేక మోసపోయే వారి సంఖ్య పెరుగుతోందా? నిజానికి మోసగాళ్లు కొత్తవారు కాదు. యుగాలుగా ఉన్నవారే. మారింది వారి రూపం, పద్ధతి, సాంకేతికత మాత్రమే. కానీ వారి వలలో చిక్కుకునే వారి సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం ఒక్కటే: అత్యాశ.ఆశ అవసరం... అత్యాశ ప్రమాదం ఆశ మనిషిని ముందుకు నడిపిస్తుంది. ఆశయం జీవితానికి దారి చూపుతుంది. కానీ శ్రమ లేకుండా, సమయం పట్టకుండా, తక్కువ కాలంలో అధిక లాభాలు పొందాలని కోరుకోవడం అత్యాశ. అదే మోసాలకు మొదటి మెట్టు.'అధిక వడ్డీ', 'రెట్టింపు లాభాలు గ్యారెంటీ', 'రిస్క్ లేని పెట్టుబడి', 'ఇతరులు లక్షలు సంపాదిస్తున్నారు', 'మీ బంధువులు కూడా పెట్టారు' వంటి మాటలు వినగానే చాలా మంది ఆలోచనను పక్కనపెట్టి భావోద్వేగాలతో నిర్ణయాలు తీసుకుంటారు.

# మంత్రి సత్యకుమార్ యాదవ్ రెండు రోజుల పర్యటన



**ధర్మవరం అర్బన్ , జూన్ 13, మనం న్యూస్:** రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఈ నెల 14, 15 తేదీల్లో ధర్మవరం పట్టణం, పరిసర ప్రాంతాల్లో విస్తృత పర్యటన చేపట్టనున్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు మంత్రి కార్యాలయం శుక్రవారం వెల్లడించింది.పర్యటనలో భాగంగా ఆదివారం సాయంత్రం 5 గంటలకు ధర్మవరంలోని గిర్రాజు కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను మంత్రి ప్రారంభించనున్నారు. దీంతో ఆ ప్రాంత ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుంది. సోమవారం ఉదయం 6 గంటలకు పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్లో నిర్వహించే యోగా కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. అనంతరం ఉదయం 10 గంటలకు ఎల్పీకే పురంలోని ప్రభుత్వ పాఠశాలలో దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు సహాయక పరికరాలను అందజేస్తారు.తదుపరి ఉదయం 11.30 గంటలకు పోతులనగేపల్లిలో రైతులకు వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి వ్యవసాయోత్పత్తి పెంపు లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి కార్యాలయం పేర్కొంది.మధ్యాహ్నం 2.30 గంటలకు ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొని వైద్య సేవలు, మౌలిక వసతులు, రోగులకు అందుతున్న చికిత్సపై సమీక్షనిర్వహించనున్నారు.అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు కాలేజ్ గ్రౌండ్లో జరుగుతున్న పురుషుల రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్లో పాల్గొంటారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, క్రీడలను ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కార్యాలయం వెల్లడించింది.

## వైభవంగా శని త్రయోదశి వేడుకలు



**ధర్మవరం, జూన్ 13:** పట్టణంలోని శ్రీనివాసనగర్లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శని త్రయోదశి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆయన సతీమణి నాగరత్నమ్మ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అర్చకులు రాజేష్ ఆచార్యుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య విఘ్నేశ్వర, నవగ్రహ, లక్ష్మీనారాయణ, ఆంజనేయ, సుబ్రహ్మణ్య హోమాలను నిర్వహించారు. అనంతరం శనీశ్వర స్వామివారికి పంచామృతాభిషేకం, తైలాభిషేకం నిర్వహించి, శనేశ్వర మూలమంత్రంతో 108 హోమాలు చేపట్టారు. తదుపరి పూర్ణాహుతి, అర్చన, మంత్రపుష్పంతో కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జింక రాజేంద్రప్రసాద్, చెన్నంశెట్టి శ్రీనివాసులు, రమేష్బాబు తదితరులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



**దేవనకొండ, జూన్ 13, ( మనం న్యూస్ )** దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామానికి చెందిన ఉప్పరి శాఖయ్య రాముడు కుమారుడు ఉప్పరి మాదన్న భార్య కొండగిరి మహేశ్వరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ పెద్దను కోల్పోయిన బాధతో పాటు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఆ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న జిల్లా వినియోగదారుల సభ్యుడు నారాయణరెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించిన ఆయన, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రూ.10 వేల నగదు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టకాలంలో ఒకరికి ఒకరు అండగా నిలబడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు తోడ్పాటు అందించడం ద్వారా వారికి కొంతైనా ధైర్యం కలుగుతుందన్నారు. మహేశ్వరి మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో ఉందని, గ్రామస్థులు మరియు సేవాభావం కలిగిన వ్యక్తులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు. బాధిత కుటుంబానికి భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. రాజన్న, శివారెడ్డి, సందప్ప రాముడు తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. గ్రామ ప్రజలు నారాయణరెడ్డి చేసిన ఈ ఆర్థిక సహాయాన్ని అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కష్టసమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఆయన సేవాభావాన్ని గ్రామస్థులు ప్రశంసించారు.

## విద్యతో రూపు రేఖలు మార్పు కావడం సాధ్యమే...!

- ప్రతిభకు ప్రోత్సాహం.. 30 మంది విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు..

**ధర్మవరం అర్బన్ జూన్ 13 మనం న్యూస్:** 'పుట్టడం పేద కుటుంబంలో కావచ్చు.. కానీ ఎదగడం మన ప్రవర్తన, కృషి, పట్టుదలపై ఆధారపడి ఉంటుంది. విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసంపైనా దృష్టి పెట్టాలి అని రాష్ట్ర బీసీ సంఘం మహిళ అధ్యక్షురాలు జయశ్రీ, బీసీ రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి చింత నాగరాజు,తొగటి వీర క్షత్రియ సంఘం అధ్యక్షుడు గుద్దిటి రాము, పేర్కొన్నారు. శనివారం శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని రాఘవేంద్ర కళ్యాణ మండపంలో తొగటి వీర క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తొగటి వీర క్షత్రియ విద్యార్థులున్ని రంగాల్లో ప్రతిభ చూపుతూ భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచి స్ఫూర్తిదాయకంగా ఉండాలని కుల పెద్దలు సూచించారు. అనంతరం దాతలు సహకారంతో అందించిన నగదును, కుల పెద్దల చేతుల మీదుగా 30 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున మొత్తం రూ.1,50,000 నగదు ప్రోత్సాహక బహుమతులతో పాటు ప్రశంసా పత్రాన్ని పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు తెదేపా పట్టణ అధ్యక్షుడు సుధాకర్, గడ్డం శీన, రామకృష్ణ, బాలాజీ, గంగాధర్,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి రెచ్చగొట్టే విధానాన్ని మానుకోవాలి

- బీసిల ఎదుగుదలను ఓర్వలేకనే కవ్వింపు చర్యలు
- టీడీపీ కార్యకర్తలు సహనం పాటించాలి
- టీడీపీ పార్టీ అంటే క్రమశిక్షణ , అభివృద్ధి కి నిదర్శనం
- కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



**మంత్రాలయం జూన్.13 మనం న్యూస్** మంత్రాలయం నియోజకవర్గం లో బీసీల ఎదుగుదలను, వైసీపీ నాయకులు ఓర్వలేకనే రెచ్చగొట్టి, టిడిపి ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఇంటి దగ్గర కవ్వింపు చర్యలకు పాల్పడ్డారని కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా అధ్యక్షురాలు, టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డిలు విలేకరులతో మాట్లాడారు. టిడిపి క్రమశిక్షణ గల పార్టీ అని పార్టీ ఆదేశాలు ప్రకారమే నడుచుకుంటూ మన్నారు. కార్యకర్తలందరూ సహనం పాటించలని కోరారు. గ్రామాల్లో గొడ్డలి పార్టీవారు ఎంత రెచ్చగొట్టినా గొడవలు మాత్రం పెట్టుకోవద్దన్నారు. రాబోయే ఎలక్షన్లలో కార్యకర్తలు టిడిపి విజయం కోసం కృషి చేయాలన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వై. బాలనాగిరెడ్డి ఇలాంటి రెచ్చగొట్టే కార్యక్రమాలు చేయడం తప్పు అన్నారు. ఎన్ని రెచ్చగొట్టే కార్యక్రమాలు చేసిన సహిస్తాం , అధికవైతే తిరుగుబాటు చేస్తామన్నారు. మంత్రాలయంలో 90శాతం బీసీలు అందరూ ఐక్యంగా ఉంటూ చైతన్యం కలిగి ఉన్నరని తెలిపారు. మా పార్టీ కార్యకర్తల జోలికి , నాయకులు జోలికి వస్తే తిరుగుబాటు చేయడానికి సిద్ధమన్నారు. మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి మంత్రాలయం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. బీసీలు గెలిస్తే మంత్రాలయం నియోజకవర్గంలో రాక్షసుల పాలన కొనసాగుతుందన్ని చెప్పారని , రెండు సంవత్సరాలు అవుతున్న, వైసిపి కార్యకర్తల పైన నాయకుల,కార్యకర్తలు పైన ఎలాంటి దాడులు గాని ,అక్రమ కేసులు గాని బనాయించలేదని పేర్కొన్నారు. ఇకనైనా వైసీపీ కార్యకర్తలు నాయకులు ఇలాంటి రెచ్చగొట్టే కార్యక్రమాలకు స్వస్తిపలకలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్. రాకేష్ రెడ్డి , ఎస్ఎం గోపాల్ రెడ్డి , వరదరాజు , పవన్ కుమార్ , కమ్మసాలి నరసింహ , డిసి తిమ్మాప్ప , మాలపల్లి నాయకులు లక్ష్మన్న , లక్ష్మయ్య , చంద్ర వగరూర్ నాయకులు బెస్త పవన్ కుమార్ , లింగప్ప , గోపాల్ రెడ్డి , వీరారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉషశ్రీ పై టిడిపి నాయకుల ఫైర్...



**సోమందేపల్లి టౌన్ జూన్ 13 మనం న్యూస్:** ప్రజాభివృద్ధిపై నిరంతరం తప్పిస్తూ, ప్రజారంజక పాలన కొనసాగిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను, మంత్రి సవితను పదేపదే వ్యక్తిగతంగా విమర్శిస్తే నీ నాలుక చీరేయడం ఖాయమని, సోమందేపల్లి మండల టిడిపి శ్రేణులు ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని తెదేపా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, మండల కన్వీనర్ నడింపల్లి వెంకటేశులు, మాజీ కన్వీనర్ సిద్ద లింగప్ప, మాజీ జెడ్పిటిసి, మరియు మాజీ సర్పంచ్ చల్లపల్లి రామకృష్ణ తదితరులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాల్సిన ప్రతిపక్ష పార్టీ నాయకురాలు మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ పదేపదే మంత్రి సవితమ్మ పై వ్యక్తిగత దూషణలకు దిగడంపై ఆగ్రహం వెలిబుచ్చారు. 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల పై బహిరంగ సవాల్ కు దిగారు. అదే సమయంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన రెండేళ్ల అభివృద్ధి పనులపై ఏ వేదికపోయినైనా డిబేట్ కు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో సోముందేపల్లి పట్టణ ఉపాధ్యక్షులు వడ్డే సూరి, మాజీ ఎంపీటీసీ క్రిష్టప్ప, మాజీ సర్పంచ్ నరసింహులు, వెలిదడకల సూరి, మాజీ ఎంపిటిసి నరసింహులు, డీలర్ రమేష్ లతోపాటు మరికొందరు ఉన్నారు.



# నేషనల్స్ పోటీలకు సీనియర్ స్విమ్మింగ్ జట్టు

తెలంగాణ రాష్ట్ర సీనియర్ స్విమ్మింగ్ జట్టు సీనియర్ నేషనల్స్ పోటీలకు సిద్ధమైంది. గత నెల 24న అంబర్‌పేట్‌లోని జీహెచ్‌ఎంసీ స్విమ్మింగ్ పూల్లో జరిగిన 11వ రాష్ట్ర సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈక్రమంలో తెలంగాణ స్విమ్మింగ్ టీం కెప్టెన్ సుహాస్ ప్రీతం మైలారి ని ఎంపిక చేశారు. రాష్ట్ర స్విమ్మింగ్ జట్టుకు, మేనేజర్ అండ్ కోచ్ లకు శనివారం గచ్చిబౌలి ఆక్వాటిక్ స్టేడియంలో యూనిఫామ్, టీషీరట్స్ కిట్ అందించారు. ఈ ఈవెంట్ కిట్ ని 7సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ స్పాన్సర్ చేసింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్విమ్మింగ్ టీ , స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి . చంద్ర శేఖర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి జి . ఉమేష్ , 7సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ ఎండీ ఎల్. ఎం శంకర్ , టీం మేనేజర్ టి.కిరణ్ కుమార్, టీం స్విమ్మింగ్ కోచ్ ఆయుష్ యాదవ్ , విజయ్ సింగ్ పాల్గొన్నారు . తెలంగాణ స్విమ్మింగ్ టీం ఈనెల 16 నుంచి జూన్ 21 వరకు అహ్మదాబాద్, గుజరాత్ లో ఉన్న అక్వాటిక్ కాంప్లెక్స్ , వీర్ సావర్కర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో నిర్వహించనున్న 79వ సీనియర్ నేషనల్ ఆక్వాటిక్ ఛాంపియన్షిప్‌లో పాల్గొంటారు.

# సెమీస్‌లో సింధు ఓటమి



ఈఏడాది తొలి టైటిల్ వేటలో ఉన్న భారత స్టార్ షట్లర్ పి.వి. సింధుకు మరోసారి నిరాశే ఎదురైంది. ఆస్ట్రేలియా ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నీ సెమీ ఫైనల్లో టాప్ సీడ్ యమగుచి (జపాన్) చేతిలో సింధు ఓటమిపాలైంది. ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ అయిన మయగుచి చేతిలో 22-20, 21-12 తేడాతో భారత స్టార్ షట్లర్ పరాజయం చవిచూసి ఫైనల్ చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. తొలి గేమ్ లో చాలాసేపు సింధు ఆధిక్యంలో నిలిచింది. కానీ, యమగుచి పట్టువదలకుండా పోరాడటంతో 20-20తో స్కోరు సమం అయింది. ఆ తర్వాత యమగుచి వరుసగా రెండు పాయింట్లు సాధించి గేమ్ ను సొంతం చేసుకుంది. రెండో గేమ్ లో జపాన్ క్రీడాకారిణి జోరు కొనసాగించి సునాయసంగా విజయం సాధించింది.

# రోహిత్ 'చారిత్రాత్మక' రికార్డు

**● అఫ్గాన్ పై భారత్ ఘనవిజయం**

భారత్, అఫ్ఘానిస్తాన్ మధ్య ధర్మశాల వేదికగా జరిగిన తొలి వన్డే మ్యాచ్లో టీమిండియా 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్లో భారత్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. వర్షం అంతరాయంతో మ్యాచ్ను 25 ఓవర్లకు కుదించారు. ఈ నేపథ్యంలో అఫ్గన్ విధించిన 195 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా 22.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది.



**రోహిత్ శర్మ సరికొత్త రికార్డు..**

భారత జట్టు ఈ మ్యాచ్ ద్వారా వచ్చే ఏడాది జరిగే వన్డే వరల్ కప్ సన్నాహకాలను ప్రారంభించింది. ఈ మ్యాచ్లో బరిలోకి దిగడం ద్వారా సీనియర్ ఓపెనర్ రోహిత్ శర్మ భారత్ తరఫున వన్డేలు అతి పెద్ద వయస్సు ఉన్న ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. అతను 39 ఏళ్ల 44 రోజుల వయసులో ఈ మ్యాచ్ ఆడి, మోహిందర్ అమర్నాథ్ (37 ఏళ్ల 29 రోజులు) పేరిట ఉన్న 37 ఏళ్ల నాటి రికార్డును బద్దలు కొట్టాడు.

**భారత్ ఛేజింగ్ - గిల్ అద్భుత బ్యాటింగ్..**

195 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్కు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్మన్ గిల్ మంచి ఆరంభాన్ని ఇచ్చారు. మొదటి వికెట్కు వీరిద్దరూ 46 పరుగులు జోడించాక రోహిత్ శర్మ (16) రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన ఇషాన్ కిషన్ 22 బంతుల్లో 34 పరుగులు (3 ఫోర్లు, 1 సిక్స్) చేసి రషీద్ ఖాన్ బౌలింగ్లో అవుట్ కాగా, శ్రేయస్ అయ్యర్ 12 పరుగులు చేసి నిష్క్రమించాడు.

# మామపై కోహ్లీ ఎమోషనల్

అంతర్జాతీయ క్రికెట్లో ఒక సుదీర్ఘమైన, అత్యంత హుందాతనమైన అధ్యాయం ముగిసింది. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్, ఆధునిక క్రికెట్ 'ఫాబ్ ఫోర్' లో ఒకరైన కేన్ విలియమ్సన్ అంతర్జాతీయ క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. విలియమ్సన్ రిటైర్మెంట్ ప్రకటనపై భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ ఎంతో భావోద్వేగభరితమైన సందేశాన్ని పంచుకున్నాడు. ఇన్నాళ్ల ప్రయాణంలో ఒక ప్రత్యర్థి నుంచి మంచి స్నేహితుడిగా మారావు అంటూ వారి మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నాడు. 2008 అండర్-19 ప్రపంచకప్ నుంచి మొదలైన వీరిద్దరి ప్రయాణం, ఆ తర్వాత పదిహేనేళ్లకు పైగా అంతర్జాతీయ క్రికెట్ను శాసించే స్థాయికి చేరింది. మైదానంలో గట్టి పోటీదారులుగా ఉన్నప్పటికీ, వెలుపల మాత్రం వారి మధ్య బలమైన స్నేహం ఏర్పడింది. ఇన్నాళ్ల ప్రయాణంలో ఒక ప్రత్యర్థి నుంచి ఓ మంచి స్నేహితుడిగా మారావు. ఇన్నేళ్లుగా నువ్వు బ్యాటింగ్ చేయడం చూడటం, నీతో పోటీ పడటం నాకు దక్కిన గొప్ప ఆనందం. అంతకుమించి, మన మధ్య ఉన్న స్నేహం, ఆట, జీవితం గురించి మనం పంచుకునే ఆలోచనలను నేను ఎంతో గౌరవిస్తాను. మనం మాట్లాడుకున్న ప్రతిసారీ, కలుసుకున్న



ప్రతిసారీ ఆ క్షణాలను నేను ఎప్పటికీ గుర్తుగా దాచుకుంటాను. నీకు ఎప్పుడూ అంతా మంచే జరగాలని కోరుకుంటున్నాను సోదరా. నువ్వు చేయాల్సిన బాధ్యతను అత్యద్భుతంగా పూర్తి చేశావు. ఇప్పుడు వీటన్నింటినీ ఆస్వాదిస్తూ, ప్రశాంతంగా విశ్రాంతి తీసుకో.. చాలా బాగా ని కర్తవ్యాన్ని పూర్తి చేశావు మిత్రమా నీ అసలైన జీవితం ఇప్పుడే మొదలైంది! అని విరాట్ ఎక్స్ పోస్ట్లో రాసుకొచ్చాడు.



# అమెరికా గోల్స్ వర్షం..

ఫిఫా వరల్డ్కప్ 2026లో ఆతిథ్య జట్లలో ఒకటైన అమెరికా తన మొదటి మ్యాచ్ ను భారీ విజయంతో ప్రారంభించింది. లాస్ ఏంజెల్స్ స్టేడియంలో జరిగిన గ్రూప్-డీ మ్యాచ్ లో పరాగ్వేపై 4-1 గోల్స్ తేడాతో ఘన విజయం సాధించింది. అమెరికా స్టార్ ఫార్వర్డ్ ఫోలారిన్ బాలోగన్ రెండు గోల్స్ చేసి జట్టు విజయానికి ప్రధాన కారణమయ్యాడు.

మ్యాచ్ ప్రారంభం నుంచే దూకుడుగా ఆడిన అమెరికా జట్టు 7వ నిమిషంలోనే ఆధిక్యంలోకి వెళ్లింది. క్రిస్టియన్ పులిసిక్ సృష్టించిన అవకాశాన్ని పరాగ్వే మిడ్ఫీల్డర్ డామియన్ బొబడిల్లా అనుకోకుండా సొంత గోల్ గా మార్చడంతో అమెరికా ఖాతా తెరిచింది. అనంతరం పులిసిక్ అద్భుత పాస్తో 31వ నిమిషంలో బాలోగన్ గోల్ చేసి స్కోరును 2-0కు చేర్చాడు. మొదటి అర్ధభాగం అదనపు సమయంలో మాలిక్ టిల్మన్ అందించిన అద్భుత లాంగ్ పాస్ను అందుకున్న బాలోగన్ మరోసారి గోల్ సాధించి అమెరికాకు 3-0 ఆధిక్యాన్ని అందించాడు. దీంతో తొలి అర్ధభాగం ముగిసే సమయానికి అమెరికా పూర్తి ఆధిపత్యం చెలాయించింది.

రెండో అర్ధభాగంలో పరాగ్వే తరఫున మౌరిసియో ఓ గోల్ చేసి స్కోరును 3-1కు తగ్గించినా, అమెరికా ఆధిక్యాన్ని చెరిపేయలేకపోయింది. మ్యాచ్ చివరి క్షణాల్లో జియో రేయ్నా మరో గోల్ చేసి అమెరికా విజయాన్ని మరింత మెరుగ్గా మార్చాడు. దీంతో అమెరికా 4-1 తేడాతో విజయం నమోదు చేసింది. ఈ విజయంతో అమెరికా జట్టు వరల్డ్కప్ చరిత్రలోనే అతిపెద్ద విజయాన్ని నమోదు చేసింది. అంతేకాకుండా ఒక వరల్డ్కప్ మ్యాచ్లో నాలుగు గోల్స్ చేయడం అమెరికాకు ఇదే తొలిసారి. కొత్త కోచ్ మౌరిసియో పోచెట్టినో ఆధ్వర్యంలో జట్టు మరింత దూకుడైన ఆటతీరును ప్రదర్శించింది. ఇదిలా ఉండగా.. గ్రూప్-ఆ మ్యాచ్లో కెనడా 1-1తో బోస్నియా అండ్ హెర్జెగోవినాతో డ్రా చేసుకుంది. కెనడా తరఫున సైల్ లారిన్ గోల్ సాధించాడు. వరల్డ్కప్ చరిత్రలో కెనడా చేసిన రెండో గోల్గా ఇది నిలిచింది.

# సామ్‌కు పోటీ లేదా!

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్న 'మా ఇంటి బంగారం' సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. దర్శకురాలు నందిని రెడ్డి తెరకెక్కించిన ఈ లేడీ ఓరియెంటెడ్ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన పోస్టర్లు, టీజర్, ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. అయితే ఇప్పుడు ఈ చిత్రానికి బాక్సాఫీస్ పరంగా మరో భారీ ప్లస్ పాయింట్ దక్కినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.మొదట 'మా ఇంటి బంగారం' విడుదల



సమయంలో కొన్ని క్రేజీ సినిమాలు కూడా బరిలోకి దిగనున్నట్లు వార్తలు వినిపించాయి. తాజా సమాచారం ప్రకారం ఆ చిత్రం విడుదల వాయిదా పడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.ప్యాచ్ వర్క్ పూర్తికాకపోవడం, థియేట్రికల్ బిజినెస్కు సంబంధించిన చర్చలు ఇంకా కొనసాగుతుండటంతో నిర్మాతలు విడుదల తేదీపై పునరాలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. సినీ వర్గాల సమాచారం మేరకు 'లెనిన్' జూన్ చివరి వారానికి బదులుగా జూలైలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ అదే జరిగితే 'మా ఇంటి బంగారం'కు బాక్సాఫీస్ వద్ద పెద్దగా పోటీ ఉండకపోవచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ముఖ్యంగా తొలి రెండు వారాల పాటు ప్రేక్షకుల దృష్టిని పూర్తిగా ఆకర్షించే అవకాశం ఈ చిత్రానికి లభించవచ్చని భావిస్తున్నారు. సినిమా విడుదలైన మొదటి వారంలో పాజిటివ్ టాక్ అందుకుంటే, రెండో వారంలో కూడా వసూళ్ల పరంగా బలంగా నిలిచే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్లో పెద్ద సినిమాల పోటీ తగ్గడం సమంత సినిమాకు అదనపు బలంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# మీనాక్షి ఆన్ ఫైర్



'లక్కీ భాస్కర్' సినిమా ఘనవిజయంతో టాలీవుడ్లో మంచి క్రేజ్ సంపాదించుకున్న కథానాయిక మీనాక్షి చౌదరి తాజాగా ఒక పెద్ద సైబర్ మోసంపై స్పందించారు. తన పేరుతో కొందరు కేటుగాళ్లు ప్రజలను, అభిమానులను బురిడీ కొట్టించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆమె గుర్తించారు. తనలా నటిస్తూ మోసాలకు పాల్పడుతున్న ఒక గుర్తుతెలియని వ్యక్తి వ్యవహారాన్ని సోషల్ మీడియా వేదికగా బయటపెడుతూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సదరు నకిలీ వ్యక్తి వాడుతున్న ఫోన్ నంబర్ను స్కీన్ షాట్ తీసి తన అధికారిక ఇన్స్టాగ్రామ్ స్టోరీస్లో మీనాక్షి పోస్ట్ చేశారు. ఈ నంబర్ నుండి ఎవరికైనా మెసేజ్లు లేదా ఫోన్ కాల్స్ వస్తే నమ్మవద్దని, వెంటనే ఆ నంబర్ను బ్లాక్ చేసి రిపోర్ట్ చేయాలని కోరారు. అది తన నంబర్ కాదని స్పష్టం చేసిన ఆమె, ఈ మోసాన్ని సకాలంలో గుర్తించి తన దృష్టికి తీసుకువచ్చిన నెటిజన్లకు, అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# 26న వచ్చేస్తున్నా 'లెనిన్'

టాలీవుడ్‌లో ప్రస్తుతం మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్టులో ఒకటిగా నిలిచిన 'లెనిన్' చిత్రం గురించి ఒక ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఫిలిం నగర్ సర్కిల్స్‌లో తెగ హల్చల్ చేస్తోంది. అక్కినేని అభిమానులు ఎప్పుడెప్పుడా అని వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్న ఈ సినిమా విడుదల వాయిదా పడినట్లు గట్టిగా వినిపిస్తోంది. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 26న థియేటర్లలోకి రావాల్సిన ఈ క్రేజీ ప్రాజెక్ట్, ఇప్పుడు జూలై మధ్యలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ వార్తతో ఫ్యాన్స్ కాస్త నిరాశకు గురవుతున్నప్పటికీ, దీని వెనుక ఉన్న అసలు కారణం అయితే అఖిల్ అని అంటున్నారు.



ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. సినిమా షూటింగ్ మరియు పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నీ దాదాపు పూర్తయ్యాయి. రష్ చూసుకున్న యూనిట్ సభ్యులంతా సినిమా చాలా బాగా వచ్చిందని, ఖచ్చితంగా బ్లాక్బస్టర్ హిట్ కొడుతున్నామని ఫుల్ కాన్ఫిడెన్స్‌లో ఉన్నారు. అయితే, సినిమా ఎంత బాగా వచ్చినప్పటికీ, క్వాలిటీ విషయంలో అస్సలు రిస్క్ తీసుకోకూడదని హీరో గట్టిగా డిసైడ్ అయ్యారట. ఎక్కడైనా చిన్న చిన్న లోపాలు ఉంటే వాటిని కూడా ఫైన్ ట్యూన్ చేసి, ప్రేక్షకులకు ఒక బెస్ట్ విజువల్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలని ఆయన పట్టుబట్టినట్లు తెలుస్తోంది. తొందరపడి రిలీజ్ చేయడం కంటే, మరికొంత సమయం తీసుకున్నా పర్లేదు కానీ పక్కా క్వాలిటీతోనే థియేటర్లలోకి వెళ్దామని హీరో స్పష్టం చేయడంతోనే మేకర్స్ ఈ వాయిదా నిర్ణయానికి మొగ్గు చూపినట్లు ఇన్సైడ్ టాక్. ప్రస్తుతానికి కొత్త విడుదల తేదీపై చిత్ర యూనిట్ నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# అందాలతో అరాచకం సృష్టిస్తున్న దిశా



మోస్ట్ హాటెస్ట్ బ్యూటీ దిశా పటాని గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈ బ్యూటీ వరుణ్ తేజ్ హీరోగా, పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'లోఫర్' చిత్రంతో వెండితెరకు పరిచయమైంది.

ఆ తర్వాత 'ఎంఎస్ ధోని: ది అన్టోల్ స్టోరీ' చిత్రంతో హిందీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. ఈ మూవీ తర్వాత ఈమె ఎక్కువ శాతం బాలీవుడ్ చిత్రాల్లో నటించడానికి ప్రాధాన్యత ఇస్తోంది. కొంతకాలం క్రితం ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' అనే తెలుగు చిత్రంలో కూడా కీలక పాత్రలో నటించింది. ఇకపోతే ఈ ముద్దుగుమ్మ సినిమాల్లోనే, బయట ఎక్కడ అవకాశం దొరికినా తన అందాలను స్టైలిష్గా ప్రదర్శిస్తూ ఉంటుంది.

తాజాగా ఈమె తన సోషల్ మీడియా అకౌంట్లో కొన్ని ఫోటోలను పోస్ట్ చేసింది. అందులో ఆకుపచ్చ రంగు చెంకీలు పొదిగిన అల్ట్రా స్టైలిష్ డ్రెస్ ధరించి, తన అందాలు హైలైట్ అయ్యేలా విభిన్న యాంగిల్స్లో ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. ఈ ఫోటోల్లో ఈ బ్యూటీ ఎంతో అందంగా కనిపించడంతో పాటు, ఆమె గ్లామర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీంతో ఈ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నాయి.

# ఓజీ-2.. గ్రీన్ సిగ్నల్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'ఓజి 2' ఒకటి. దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన 'ఓజి' విడుదలకు ముందే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొల్పగా, విడుదల అనంతరం బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేసింది. స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ కథాంశంతో రూపొందిన ఈ చిత్రం పవన్ కళ్యాణ్ కెరీర్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ముఖ్యంగా పవన్ను గతంలో ఎప్పుడూ చూడని అవతారంలో సుజీత్ చూపించిన తీరు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. 'ఓజి' సినిమా ముగింపు సమయంలోనే రెండో భాగానికి సంబంధించిన ఆసక్తికర సంకేతాలు ఇవ్వడంతో అభిమానులు అప్పటి నుంచే 'ఓజి 2' కోసం ఎదురుచూస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ ప్రాజెక్ట్కు సంబంధించిన చిన్న సమాచారం వచ్చినా అది క్షణాల్లో వైరల్ అవుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా 'ఓజి 2'పై మరో ఆసక్తికర వార్త సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది.

ఫిలింనగర్ వర్గాల సమాచారం ప్రకారం, పవన్ కళ్యాణ్ ఈ ఏడాది నవంబర్ నెల నుంచి 'ఓజి 2' షూటింగ్ కోసం తేదీలు కేటాయించినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం రాజకీయ బాధ్యతలతో పాటు ఇతర కమిట్మెంట్లను పూర్తి చేస్తున్న ఆయన, నవంబర్ నుంచి ఈ ప్రాజెక్ట్పై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టే అవకాశముందని టాక్ వినిపిస్తోంది. మొదటి భాగం ప్రధానంగా భారతదేశం నేపథ్యంలో సాగగా, రెండో భాగాన్ని మరింత గ్రాండ్ స్కేల్లో తెరకెక్కించేందుకు సుజీత్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈసారి కథలో అంతర్జాతీయ స్థాయి యాక్షన్ ఎపిసోడ్లు ఉండనున్నాయని, అందుకే విదేశాల్లోనూ కీలక షెడ్యూల్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No.New:3-88, Old : 3-22, Chandra Theatre, Gosala, Penamaluru Mandal, Krishna District,(AP),Pin -521151, And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.